## రానున్న 15 రోజుల్లో 15వేల పోలీసు ఉద్యోగాల భర్తీ



2లో...


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 9, ఫిబ్రవరి 2024 16 పేజీలు




2లో..

# స్లాట్ల పేరిట దోపిడి

- తాహశీల్దారు ఆఫీస్ అనుకోనే ఆన్‌లైన్ కేంద్రం
- వంద మీటర్ల దూరంలో ఉండాల్సిన కేంద్రం
- తాహశీల్దారు ఆఫీస్ నుంచే కరెంట్ సరఫరా
- భూ యజమానుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు
- ఒక్కో స్లాట్‌కు రూ.500 నుంచి రూ.2వేలు
- ఎలాంటి అనుమతులు లేకుండా రెండేళ్లుగా దందా
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

కోనరావుపేట,ప్రభాతవార్త: ప్రభుత్వాలు, పాలకులు మారిన భూ యజమానుల కష్టాలు మాత్రం తీరడం లేదు. మొదటి నుంచి భూ యజమానులను ఏదో ఒక రూపంలో దగా చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో భూ యజమానులు తమ భూమిలోనే వ్యవసాయ కూలీలుగా పని చేస్తున్న సంఘటనలు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. అదే తరహాలో రియల్టర్ల రూపంలో, క్రయ, విక్రయాల సమయంలో, అదేవిధంగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో, బ్యాంకుల నుంచి రుణాలు పొందే సమయంలో, వీటి అన్నింటితో పాటు కొత్తగా స్లాట్ల పేరిట కూడా దోపిడీకి గురవుతున్నారు.

## పారదర్శకమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలి




2లో...

- ఈసిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలి
- ఎలక్ట్రోరల్ రోల్స్‌ను జాగ్రత్తగా పరిశీలించాలి
- ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవసేన

కరీంనగర్,ప్రభాతవార్త: రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు పారదర్శకమైన, ఆరోగ్యవంతమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవసేన తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఈఆర్‌ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఫోటో రోల్స్ 2024పై నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని సమీక్షించారు.

## చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు రుణాలు అందించాలి

- వ్యవసాయ రుణాలను మరింతగా పెంచాలి
- గ్రామాల్లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన క్యాంపులు నిర్వహించాలి
- డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త : చిన్న తరహ పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సహిక పారిశ్రామికవేత్తలకు విరివిగా రుణాలు అందజేసి ప్రోత్సాహం అందించాలని డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్‌లు, అధికారుల సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అద్యక్షతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం నిర్వహించారు.

## కోరుట్లలో వ్యక్తి దారుణహత్య

- అక్రమ సంబంధాలే హత్యకు కారణమా..?
- పోలీసుల అదుపులో నిందితుడు

కోరుట్ల, ప్రభాతవార్త : పట్టణంలోని అర్భన్‌కాలనీ ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాల పక్క గల్లీలో గురువారం ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల ప్రకారం పట్టణంలోని మార్కండేయ టెంపుల్ వెనుక భాగంలో నివాసం ఉంటున్న అనుమల్ల వెంకటరమణ (50) పట్టణ శివారులోని అర్భన్‌కాలనీకి పనినిమిత్తం వచ్చాడు. ఈక్రమంలో అదే కాలనీకి చెందిన వాసాల రఘు అనే యువకుడు కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి పారిపోయినట్లు సమాచారం, ఈ దాడిలో రమణ తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు.



2లో..

# స్లాట్ల పేరిట దోపిడీ

మొదటి పేజి తురువాయి..

స్లాట్ల బుకింగ్ సమయంలో ఎలాంటి రుసుము తీసుకోవాలని ప్రభుత్వం నిబంధనలు లేకున్నప్పటికి, ఆన్‌లైన్ కేంద్రం నిర్వాహకులు మాత్రం స్లాట్‌ల పేరిట అందిన కాడికి దండుకుంటున్నారు.ఎక్కువగా భూ యజమానులు రైతులు ఉండగా, వారికి ఆన్‌లైన్ సేవల పై పూర్తిగా అవగహన లేకపోవడంతో దానిని అసరాగా చేసుకుంటున్న కొందరు వ్యక్తులు సొమ్ము చేసుకుంటున్నారు. అందులో భాగంగా కోనరావుపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గత రెండేళ్లుగా ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం స్లాట్ల బుకింగ్ చేసుకుంటూ, భూ యజమానుల నుంచి రూ.500ల నుంచి రూ.2 వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు మెండుగానే ఉన్నాయి. తహసీల్దార్ కార్యాలయం వంద మీటర్ల అవరణలో ఎలాంటి ఆన్‌లైన్ బుకింగ్ కేంద్రాలు ఉండకూడదనే నిబంధన ఉన్నప్పటికి, వాటిని తుంగలో తొక్కిన ఆన్ లైన్ కేంద్రం నిర్వాహకుడు యధాచ్చేగా స్లాట్ల దందా కొనసాగిస్తున్నాడు. గతంలో ఇదే కేంద్రంలో ఆదార్ కేంద్రం ఉండగా, ఆదార్ కార్డుల జారీ పలు అవకతవకలు పాల్పడారనే ఆరోపణలతో కేంద్రాన్ని రద్దు చేశారు. ఆదార్ కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో సమీపంలోనే కొనసాగాలనే నిబంధనలు ఉండడంతో, ఈ కేంద్రాన్ని ఆసమయంలో అక్కడ ఏర్పాటు చేశారు.ఆధార్ కేంద్రం రద్దు చేసిన సమయం నుంచి అక్కడే ఆన్‌లైన్ సేవలు స్లాట్ల పేరిట కొనసాగిస్తున్నాడు. ఆధార్ కేంద్రానికి సరఫరా చేసిన కరెంట్‌ను కూడా ఇప్పటికి వాడుకుంటున్నారు. ప్రభుత్వ కరెంట్‌తోనే ఆన్‌లైన్‌లో స్లాట్‌లు బుకింగ్ చేసుకుంటూ, భూ యజమానుల నుంచి అధికంగా వసూళ్లకు పాల్పడుతున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. అయితే భూ రిజిస్ట్రేషన్‌లో ఏమైనా సమస్యలుంటే రెవెన్యూ అధికారులతో చెప్పి సమస్యను పరిష్కారం చేస్తానని, ఆదనంగా డబ్బులు వసూళ్ల చేస్తున్నట్లు కూడా పలువురి ఆరోపిస్తున్నారు.భూ సమస్యల పై నేరుగా రెవెన్యూ అధికారుల వద్దకు ప్రజలు వెళ్లితే పరిష్కారం కాని వాటిని, ఈ కేంద్రం నిర్వాహకుడు మాత్రం వెంటనే పరిష్కరిస్తాడనే నమ్మకం మండలంలో బలంగా నాటుకుపోయింది. దానికి సంబంధించిన ఫీజ్ కూడా గట్టిగానే తీసుకుంటాడనే ఆరోపణలు సైతం ఉన్నాయి. ప్రతి రోజు ఐదు స్లాట్ల నుంచి ఇరువై వరకు బుకింగ్ చేస్తాడని, ఒక్కో దానికి రూ. 500 నుంచి మొదలు రూ.2 వేలు వరకు తీసుకుంటాడని తెలిసింది. నిబంధనలకు విరుద్ధంగా వసూల్ చేయడమే కాకుండా నిర్వాహకుడిని బతిమిలాడే పరిస్థితిని కూడా కల్పించుకున్నాడు. పలుమార్లు తహసీల్దార్‌కు కూడా స్థానికులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయిన తీరు మారకపోవడంతో విలేకర్లకు



సమాచారం అందించారు. మండలంలోని మేజర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రెండు రోజుల క్రితం రెండున్న గుంటల భూమి రిజిస్ట్రేషన్ చేయించుకోవడాని స్లాట్ బుకింగ్ చేసే ఈ నిర్వాహకుడు వద్దకు వెళ్లారు. కాగా సదరు నిర్వాహకుడు స్లాట్‌లు తీసుకునే చార్జీలు కాకుండా, ఆఫీస్‌లో అదనంగా రూ.8,500 ఒక్కొకరికి ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశాడు. దీంతో వారి వద్ద అంతా డబ్బులు లేకపోవడం వెనుదిరిగారు. ఇలాంటి సంఘటనలు తెలియకుండా ఆ ఆన్‌లైన్ కేంద్రంలో నిత్యం చోటుచేసుకుంటున్నాయి. ఏమైనా అవసరాల కోసం తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లితే, నిబంధనల ప్రకారం అన్ని కాగితాలు సరిగ్గా ఉంటేనే పని చేస్తామని సాకులు చెప్పే అధికారులు, ఇంతా అక్రమాలు సాగుతున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. తహసీల్దార్ కార్యాలయం పక్కన నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆన్‌లైన్ కేంద్రానికి అధికారులు తొలగించపోగా, తహసీల్దార్ ఆఫీస్ నుంచి ఫ్రీగా కరెంట్ సరఫరాను అందించడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా అక్రమంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఉన్న ఆల్‌లైన్ కేంద్రాన్ని అక్కడి నుంచి తీసివేయకుంటే, మండలంలో ఉన్న నిరుద్యోగ యువకులు కార్యాలయం పక్కకు కేంద్రాన్ని ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావును వివరణ కోరగా, నిబంధనలకు విరుద్ధంగా అధికంగా పైసలు వసూల్ చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా కరెంట్ సరఫరా విషయం తన దృష్టికిరాలేదనీ, దానిని వెంటనే తొలగించే చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు లేకుండా ఎవ్వరూ కూడా ఆఫీస్ అవరణలో ఏర్పాటు చేసుకోకుండాదని, ఈ కేంద్రంకు అనుమతులు ఉన్నాయని తనకు తెలిసిందనీ, దానిపై కూడా పూర్తి విచారణ చేసి, లేకుంటే అక్కడి నుంచి కేంద్రాన్ని తొలగిస్తామన్నారు.

## రానున్న 15 రోజుల్లో 15వేల పోలీసు ఉద్యోగాల భర్తీ

మొదటి పేజి తురువాయి..

**- త్వరలో గ్రూప్ I నోటిఫికేషన్ అదనంగా 60 ఖాళీలు**

**- సింగరేణి సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి**

**- రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రానున్న 15 రోజుల్లో 15వేల పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చెప్పారు. 60 కొత్త ఖాళీలతో గ్రూప్ 1 నోటిఫికేషన్ కూడా జారీ చేస్తామని అన్నారు. రాష్ట్రంలోని 30లక్షల నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వం ఉద్యోగాల నియామకాల కోంస అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. పదేండ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురై వ్యవస్థపై విశ్వాసం కోల్పోయిన 32లక్షల మంది నిరుద్యోగుల్లో విశ్వాసం నింపేందుకు తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సింగరేణి సంస్థను అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. సింగరేణిలో 441 మందికి హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమానికి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తోపాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి 412 మందికి కారుణ్య నియామక పత్రాలు, 29 మందికి ఉద్యోగ నియామకాల పత్రాలను అందజేశారు. వీరిలో బదిలీ వర్కర్లు, జూనియర్ అసిస్టెంట్లు, మోటార్ మెకానికల్ ఉన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా, అంబేద్కర్ విగ్రహం సాక్షిగా నియామక పత్రాలను అందజేస్తున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికుల పాత్ర ఎవరూ తగ్గించలేరని ఆయన స్పష్టం చేశారు. పార్టీలు తెలంగాణ సాధనలో వైఫల్యం చెందినా కార్మికులు రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఖాయిలా పడేలా చేసిందని ఆయన అన్నారు. కకేంద్రం కూడా సింగరేణి సంస్థకు అనేక అడ్డంకులు సృష్టించిందని అన్నారు. గత ఎన్నికల్లో సింగరేణి ప్రాంతమంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిందని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు వేలాది ఓట్ల మెజారిటీ రావడం వెనుక సింగరేణి కార్మికుల కృషి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘానికి సింగరేణి ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే వచ్చాయని సిఎం అన్నారు. సింగరేణిలో 80శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని, ఇటీవల తాను ఆదేశించినట్లు సిఎం స్పష్టం చేశారు. సింగరేణి ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించే అంశంపై చర్చించి, సానుకూల నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమత్రి తెలిపారు. కారుణ్య నియమకాల వయస్సు సడలింపు అంశాన్ని కూడా పరిశీలిస్తామని అన్నారు. సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ముక్య కార్యదర్శి శాంత కుమారి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కూనంనేని సాంబశివ రావు, కోవా లక్ష్మి, పాయం వెంకటేశ్వర్లు, ప్రేమ్ సాగర్ రావు, డాక్టర్ మట్ట రాఘమయి, గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, డైరెక్టర్లు డి.సత్యనారాయణ, ఎన్‌వికె శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి, జిఎం కో ఆర్డినేషన్ ఎం.సురేష్, జిఎం మార్కెటింగ్ దేవేందర్, జిఎం పర్సనల్ బసవయ్య, హనుమంత రావు తదితరులున్నారు.

# కోరుట్లలో వ్యక్తి దారుణహత్య

మొదటి పేజి తురువాయి..

రమణ హత్యకు అక్రమ సంబంధమే కారణమా..? లేదా మరేదైనా కారణం ఉందా అన్న పూర్తి వివరాలి్స తెలియాల్సి ఉంది. రమణ హత్యపై సంఘటన స్థలానికి డీఎస్పీ రవీంద్రరెడ్డి, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్‌లు చేరుకొని దర్యాప్తు చేపడుతున్నాడు. మృతిని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున న్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ వివరించారు. కోరుట్లలో మరో మారు హత్య జరగడంతో ప్రజలు ఉలిక్కి పడ్డారు.రమణను హత్య చేసిన యువకుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.





## పారదర్శకమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలి

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పారదర్శకమైన, ఆరోగ్యవంతమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. చనిపోయిన ఓటర్ వివరాలను కచ్చితమైన ధ్రువపత్రాలు పరిశీలించిన తర్వాతనే జాబితా నుండి తొలగించాలని, అదేవిధంగా బదిలీ అయిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని సూచించారు. ఎలక్షన్ కమీషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల పనులు జరగాలని, ఎక్కడ ఎలాంటి అలసత్వం వహించరాదని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బిఎల్‌ఓల పనితీరును పరిశీలించాలని, ఒకే ఇంటి నెంబరు పరిధిలో ఉండే ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఒకే ఇంటి నెంబర్‌పై ఎక్కువమంది ఓటర్లు ఉన్నట్లయితే ఆయా ఎన్నికల అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండే బిఎల్‌ఓ, బిఎల్‌ఎలు ఆరోగ్యవంతమైన పారదర్శకమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడానికి సమన్వయంతో పని చేయాలని, ఒకే చోట ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లయితే వాటికి ఎంట్రీ, ఎగ్జిట్ వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశాలు ఏర్పాటు చేసుకొని బదిలీ అయినా లేదా చనిపోయిన ఓటర్ల వివరాలను సేకరించి ఆయా నియోజకవర్గాల ఎన్నికల అధికారులకు అందజేయాలని తెలిపారు. ఓటరు స్లిప్పుల పంపిణీలో ఆలస్యం జరగకూడదని, ఏదైనా కారణం చేత ఓటర్ స్లిప్పులు ఓటరుకు చేరనట్లయితే ఆన్లైన్ ద్వారా వాటిని పొందాలని తెలిపారు. జాబితాలో ఇప్పటికీ కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి, ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులకు ఇంకా అవకాశము ఉందని, వాటిని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. జిల్లాలో చనిపోయిన ఓటర్ వివరాలను మునిసిపల్ రికార్డుల ఆధారంగా తొలగించడం జరుగుతుందని, ఫామ్ 7 ద్వారా ఎవరైనా బదిలీ అయినా, చనిపోయిన ఓటర్ల వివరాలను సమర్పించవచ్చని, వాటిని బిఎల్‌ఓల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించుకొన్న తరువాతే వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రెండు చోట్ల ఓటర్లుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌లు ప్రఫుల్ దేశాయి, కే.లక్ష్మీకిరణ్, అరుణశ్రీ, డిఆర్ఓ పవన్ కుమార్, డిపిఓ వీరబుచ్చయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఈఆర్‌వోలు, ఏఈఆర్‌ఓలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తరహ పరిశ్రమల స్థాపనకు రుణాలు అందించాలి

మొదటి పేజి తురువాయి..

జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి మల్లిఖార్జున్ రావు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లక్ష్యాలు, సాదింపులు, గత సమావేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు మరింతగా పెంచాలన్నారు. జిల్లాలోని బ్యాంకులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తమకు కేటాయించిన లక్ష్యాల సాదనకు బ్యాంకర్‌లు, అధికారులకు సూచించారు. తమ విద్యుత్ అవసరాల నిమిత్తం సోలార్ విద్యుత్ యూనిట్‌ల స్థాపనకు ముందుకు వచ్చే పవర్‌లూం, రైస్‌మిల్లులు, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, చిన్న తరహ పరిశ్రమలు, హౌసింగ్ యజమానులకు బ్యాంకర్‌లు రుణాలు అందజేసి ప్రోత్సహం అందించాలన్నారు. జిల్లాలో సూక్ష్మ, చిన్న, మద్య తరహ పరిశ్రమల స్థాపనకు ఆర్థిక ప్రోత్సహన్ని మరింతగా పెంచలన్నారు. రుణాలను సకాలంలో చెల్లించిన పట్టణ స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద విరివిరిగా రుణాలు మంజూరు చేయానలి బ్యాంకర్‌లకు చెప్పారు. రుణాలు తీసుకుని నిర్దేశిత సమయంలో చెల్లింపులు చేయని సంఘాలను గుర్తించి రిసోర్స్ పర్సన్‌ల సహాయంతో బకాయిలను వసూలు చేయలన్నారు. పంట రుణాలు, పశుసంవర్దక అభివృద్ధికి మరింత పోకస్ పెట్టి అర్హులకు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. మహిళా సంఘాలు అలాగే గ్రామ పంచాయితీల్లో కొనుగోలు చేసిన ట్రాక్టర్‌లు ఈఎంఐలు చెల్లించేలా చూడాలని ఆయా శాఖల అధికారులను సూచించారు. పిఎంఎఫ్ఎం కింద మంజూరు అయిన యూనిట్‌లను పూర్తి స్థాయిలో గ్రౌండ్ అయ్యేలా సక్సెస్ అయ్యేలా చూడాలని కలెక్టర్ పెర్కొన్నారు. ఇదే పథకం కింద అర్హులు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేయాలని, ఎస్సీ కార్పోరేషన్‌కు సంబందించి ఎవరైనా లబ్దిదారులు యుటిలైజేషన్ సర్టిఫికేట్‌లను ఇప్పటికి సమర్పించకుంటే వెంటనే సమర్పించేలా చూడాలని సంబందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అయిల్ పామ్ సాగుకు అవసరమైన ఆర్థిక సహకారం రైతులకు అందివ్వాలన్నారు. ఆర్‌బిఐ ఆద్వర్యంలో ఈ నెల 26 నుంచి వచ్చే నెల 6 వరకు సాద్యమైనంత ఎక్కువగా ఆర్థిక అక్షరాస్యత క్యాంపులను గ్రామాల్లో నిర్వహించి ప్రజలను చైతన్యం చేయలన్నారు. విద్యార్థులకు కూడ బ్యాంక్ సేవలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మహ శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడకు వచ్చే భక్తులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించాలని వీలైతే అకౌంట్ ఒపెనింగ్, ఇతర సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. నాబార్డ్ అందించే వివిద రుణాలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లాలోని వ్యవసాయ అధికారులు దీనిపై వివరించాలన్నారు. బ్యాంకులు మరింతగా ప్రజలకు చేరువయ్యేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, బ్యాంకర్‌లు, అధికారులతో కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఎల్‌డిఎం మల్లిఖార్జున్ రావు, ఆర్బీఐ ఎల్డిఓ సాయితేజా రెడ్డి, నాబార్డ్ డిడిఎం జయప్రకాష్, యూబిఐ చీఫ్ మేనేజర్ ప్రేమ్‌కుమార్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి వినోద్, డిపిఓ రవీందర్, డిఎఓ బాస్కర్, డిఎఫ్ఓ శివప్రసాద్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత.. ముగ్గురిపై కేసు నమోదు

వార్త ఎఫెక్ట్..





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం అంబాల క్రాస్‌రోడ్డు వద్ద 100 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడి 24గంటలు గడవకముందే.. హుజురాబాద్ మండలం కందుగుల గ్రామ శివారులోని మహాలక్ష్మి రైస్ మిల్లులో 40క్వింటాళ్ల రేషన్ బియ్యం దిగుమతి జరుగుతుందన్న పక్కా సమాచారంతో.. హుజురాబాద్ సిఐ బొల్లం రమేష్, పోలీస్ బృందం ఆకస్మికంగా దాడి చేసి 40క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. హుజురాబాద్‌కు చెందిన వ్యాపారి అప్పని రమేష్, వెలగందుల ప్రకాష్, ఉప్పల్ గ్రామానికి చెందిన పోతిరెడ్డి శ్రీనివాస్ రైస్ మిల్లు ఓనర్ ముషం వెంకటేశ్వర్లు గత కొంత కాలంగా రేషన్ బియ్యం సేకరించి, బియ్యం దందా నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హుజురాబాద్-జమ్మికుంట ప్రాంతాలలో రైస్ మిల్లుల్లో రేషన్ బియ్యం రిసైక్లింగ్ దందా జరుగుతున్నదని, వార్త దినపత్రికలో వచ్చిన విషయం విధితమే.. జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు, లోకల్ పోలీస్ అధికారులు రైస్ మిల్లుల్లో తనిఖీలు నిర్వహిస్తే.. ఇంకా వందలాది క్వింటాళ్ల బియ్యం పట్టుబడే అవకాశం ఉందని ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. పట్టుబడిన బియ్యం రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచానామా నిర్వహించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హుజురాబాద్ సిఐ బొల్లం రమేష్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ నుంచి పెద్దపల్లికి వెళ్లే దారిలో గురువారం రాత్రి ట్రాక్టర్ ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో పారుపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. పారుపల్లి గ్రామానికి చెందిన రాజు, రమేష్, సురేష్ బైక్‌పై వెళ్తుండగా, అటుగా వెళ్తున్న గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యారు. దాన్ని గ్రామస్తులు హుటాహుటిన పెద్దపల్లి ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం వారిని తరలించారు. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.

### తాటి చెట్టుపై నుండి పడి
## గీత కార్మికుడికి తీవ్రగాయాలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కింద పడిన గీత కార్మికుడికి తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉండగా కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన కక్కెర్ల లక్ష్మణ్ (48) అను గీత కార్మికుడు వృత్తిరీత్యా రోజు వారిలాగే తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే క్రమంలో గురువారం రోజున ప్రమాదవశాత్తు జారి పైనుండి కింద పడడంతో తీవ్రగాయాలయ్యాయి. ఎత్తు నుండి కిందపడడంతో శరీరంలోని చాలా భాగాలు దెబ్బతినడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. బాధితుడిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గౌడ సంఘ నాయకులు కోరుతున్నారు.



### 11వ వార్డులో అక్రమ నిర్మాణాలను
## నిలిపివేయాలని కమీషనర్‌కు ఫిర్యాదు



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** పట్టణంలోని 11వ వార్డు వెంకట్రావుపేటలో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను నిలిపి వేసి అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతూ వార్డు నివాసి ఏశాల రాజశేఖర్ గురువారం మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎలాంటి పర్మిషన్ లేకుండా వెంకట్రావుపేటలో పలువురు అక్రమ నిర్మాణాలను చేపట్టారాని అట్టి నిర్మాణాలను మున్సిపల్ అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

### -12తులాల బంగారం, 53తులాల వెండి, పల్సర్‌బైక్ స్వాధీనం



మహబూబాబాద్,ఫిబ్రవరి8,ప్రభాతవార్త

మహబూబాబాద్ పట్టణ పోలీసులు తనిఖీల్లో భాగంగా గురువారం అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి వారి నుండి 12తులాల బంగారం, 53తులాల వెండి, ఒక పల్సర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి చెన్నయ్య ట్రైనింగ్ ఎస్పి చేతన్ నితిన్‌తో కలసి వివరాలు వెల్లడిస్తూ మహబూబాబాద్ రూరల్ సిఐ, టౌన్ స్టేషన్ ఇంచార్జ్ బి.రమేష్, టౌన్ ఎస్సై రామా రావులు తమ సిబ్బందితో స్థానిక వివేకానంద సెంట ర్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా పల్సర్‌బైక్‌పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వస్తుండగా వారిని ఆపి బండి పత్రాలు అడుగగా వారి వద్ద ఎటువంటి పత్రాలు లేకపోవడంతో అనుమానం వచ్చి వారిని విచారించగా వారు కన్నా రేణుకతో కలసి గత కొద్దిరోజుల నుండి కొత్తగూడెం, మహబూబాబాద్ చుట్టుప్రక్కల పలు ప్రాంతా లలో దొంగతనాలకు పాల్పడేవారని తెలిపారు. అట్టి దొంగలించిన సొమ్మును వరంగల్ లో విక్రయించ డానికి వెళ్తున్న క్రమంలో వారు పట్టుబడడం జరిగిందన్నారు. పట్టుబడ్డ నింది తుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సత్య నారాయణ పురం గ్రామానికి చెందిన డ్రైవర్ శివశంకర్ తండ్రి వీరభద్రం, మరోకరు మహబూ బాబాద్ జిల్లా అనంతారం గ్రామా నికి చెందిన ఎడ్ల సుమన్ తండ్రి సమ్మయ్యలు లను అదుపులోకి తీసుకు న్నామన్నారు. కాగా కన్నా రేణుక, దాసరి జంపయ్య లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. అనంతరం నింది తులను చాకచక్యంగా పట్టుకున్న రూరల్ సిఐ రమేష్, పోలీస్ సిబ్బందిని అభినందించి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సత్యనారాయణ, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు

కేసముద్రంరూరల్,ఫిబ్రవరి8,ప్రభాతవార్త

చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కేసముద్రం తహశీల్దారు అన్నారు. మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన గంధం భరత్ ఇటీవల గ్రీవెన్స్‌లో సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు యాజమాన్యం మన్నెకుంట చెరువును కబ్జాచేశారని పిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం తహశీల్దారు సర్వేయర్ శ్రావణ్, ఇరిగేషన్ ఎఈ సాయితేజలతో కలసి చెరువును పరిశీలించారు. ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్ ఆక్రమనకు గురైందని వెంటనే జోన్‌పరిధిలో ఉన్న విద్యుత్‌ట్రాన్స్‌ఫారం, బోరు, రాళ్లను, కంకర మెటీరియల్స్‌ను తొలగించాలని మిల్లు యాజమాన్యంకు నోటీసులు జారీ చేస్తామని తహశీల్దారు తెలిపారు.

# బిజెపి బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

ములుగు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :

బిజెపి బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో వెంకటాపూర్ మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి అధ్యక్షతన మండల కమిటీ విస్తృత స్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన బలరాం మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయభేరీ మోగించే దిశగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో నరేంద్రమోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి నగరపు రమేష్, జిల్లా కార్యదర్శి రవీంద్రచారి, మహబూబాబాద్ ఎంపీ టికెట్ ఆశావాహి అభ్యర్థి గుగులోతు స్వరూప, సీనియర్ నాయకులు జాడీ వెంకట్, నాయకులు తిరుపతి రెడ్డి, రెడ్డి రంజిత్, పచ్చిమట్ల తిరుపతి, వెంకటాపూర్ మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్, నాయకులు కాసర్ల రమేష్, కారుపోతు దేవేందర్, గంగుల రాజ్ కుమార్, బెల్లంకొండ వినోద్, పైడాకుల మల్లేష్, పత్తి నాగేశ్వర్ రావు, ప్రేమ్ సింగ్, దాసరి రాజు, భూక్య రాజ్ కుమార్, గంప సునిల్, బుర్ర మహేష్ పాల్గొన్నారు.



### పెద్దాపూర్‌లో పారిశుద్ధ్య కార్యక్రమాలు
## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వెంకటాపూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్దాపూర్ స్పెషలాఫీసర్, భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 7 నుండి 14 వ తేదీ వరకు చేపట్టిన పారిశుద్ధ్య చర్యల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పెద్దాపూర్ గ్రామపంచాయతీ లో రోడ్లు శుభ్రం చేయడం, పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు తమ ఇండ్ల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించుకోవాలని, మురుగు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. పరిసరాలు పరిశు భ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి కవిత, కాంగ్రెస్ పార్టీ యూత్ భూపాలపల్లి మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహ్మద్ సుకూర్, చారి, బుర్ర రమా, మూల విజయ, మహిళా సంఘాలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

# లావాదేవీల కోసమే అవిశ్వాసం బుచి

## తీర్మానాలతో అవకతవకలపై ఆగ్రహం

రాయికల్, ప్రభాతవార్త

లావాదేవీల కోసమే అవిశ్వాస బుచియని భాజాపా పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించివాళ్ల నాయకులతో లావాదేవీలు జరుపుకుని విరమించి ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. గతంలో ప్రతిపక్ష కౌన్సిలర్లు హాజరయ్యి సమావేశ హాజరు పట్టికను వాడుకుని ఇష్టారీతిని తీర్మాణాలు చేసుకున్నారని, ఒకదానికి ఒకటికి పొంతన లేని తీర్మాణాలు చేసి కొన్ని చోట్ల పనులు చెయ్యక బిల్లులు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. చెత్త వాహనాలు డీజిల్, పె ట్రోల్ ఖర్చులకు



లక్షలాది రూపాయలను ఇష్టారీతిన అవినీతి చేశారని, సంబంధింత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్పందించి అధికారులతో విచారణ జరిపి చర్యలు తీసుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల సతీష్, కుర్మ మల్లారెడ్డి, తోకల శంకర్, సుమన్, ఎల్లాగౌడ్, రాహుల్, నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని అయిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొంతం రాజం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. తాను చేసిన వ్యాఖ్యల్ని వెంటనే వెనిక్కి తీసుకోవాలని లేని పక్షంలో బాల్క సుమన్ కోరుట్ల నియోజకవర్గానికి వచ్చినపుడు తగిన గుణపాఠ చేపుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట సంజీవ్ రెడ్డి, ఏలేటి పుల్లారెడ్డి, బాబు, రామకృష్ణ ,రాములు, రాజేశ్, సుమన్‌హన్మక్క, స్వామి, రాజు, అంజయ్య, శివ, మధు, నవీన్, లక్ష్మన్, మల్లేష్, ఆశయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పాటల పోటీలకు కేరళ స్కూల్ విద్యార్థి ఎంపిక

కోరుట్ల, ప్రభాతవార్త



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలో మండల విద్యాధికారి నరేశం ఆదేశాల మేరకు జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పట్టణంలోని కేరళ హైస్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థి కె.రిషిత్‌కుమార్ గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థిని కరస్పాండెంట్ ఎంఎ.బారీ, ప్రిన్సిపాల్ సెలీనాబారీ, యూడీసీ రమ, రవళి అభినందనలు తెలిపారు.

## బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో బీజేపీ విఫలం

కోరుట్ల, ప్రభాతవార్త




కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బీడీ పరిశ్రమపై ఉక్కుపాదం మోపి కార్మికుల హక్కుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఏఐటీయూసీ అనుబంధ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు అన్నారు. స్థానిక సి.ప్రభాకర్‌భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడుతూ బీడీ పరిశ్రమపై అనేక ఆంక్షలు, నిబంధనలు విధిస్తూ కార్పోరేట్ బహుళ జాతి కంపెనీలైన సిగరెట్ కంపెనీలకు అప్పజెప్పాలని కుట్రపన్నుతుందనా న్నరు. టీఎస్ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు సామల్ల మల్లేశం, ఎండీ.ముక్రం, కొక్కుల శాంత, అనసూయ, గోవర్ధన్, శ్రీనివాస్, రంగారెడ్డి, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో బస్తీ - ఛలో అభియాన్

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని 22వ వార్డులో కౌన్సిలర్ మాడవేని నరేష్ ఆధ్వర్యంలో ఛలో బస్తీ –ఛలో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు నరేంద్రమోదీ పరిపాలన విధానాలను, ప్రజల్లోకి తీసుకెళ్ల పేద ప్రజల సంక్షేమం, మహిళా సాధికారత, అంతర్గత, బాహ్యభద్రత, సాంస్కృతిక పునరుద్ధరణ, విదేశాల్లో భారతదేశ గౌరవాన్ని పెంచడం వంటి రంగాలలో దేశ ఖ్యాతి పెంపొందించిన కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా సాధించిన అసాధారణ అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అరవింద్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ నాయకులు రుద్ర శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని శ్రీనివాస్ నివాసంలో బీజేపీ నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో కొందరు బీజేపీ నాయకులు తాము సీనియర్‌లమని చెప్పుకుంటూ ఇన్ని రోజులు బీజేపీ కార్యక్రమాలకు హాజరు కానివాళ్ల పార్టీకి నష్టం కలిగించే విధంగా ప్రకటనలు చేయడం బాధకరమన్నారు. అసత్యపు ఆరోపణలు మాని పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్, కస్తూరి లక్ష్మీనారాయణ, సుదవేని మహేష్, కౌన్సిలర్ మాడవేని నరేష్, చిరుమల్ల ధనుంజయ్, జక్కుల జగదీశ్, ఉదయ్, నారాయణ, రాజేందర్, వెంకటి, సాయిచంద్, సాగర్, సంతోష్, నరేందర్, గణేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ సేవలు చిరకాలం గుర్తుంటాయి

### వైస్ ఎంపిపి రమేష్

శంకరపట్నం, ప్రభాత వార్త:



పుట్టిన గ్రామానికి సర్పంచ్ గా అందించిన సేవలు చిరకాలం నిలిచిపోతాయని గ్రామ ప్రజలకు అందించిన సేవలు గ్రామ ప్రజలు గుండెల్లో అందించిన సేవలు గ్రామ ప్రజల గుండెల్లో నిలిచిపోయే విధంగా ప్రజాసేవ చేశారని కాచాపూర్ గ్రామ తాజా, మాజీ సర్పంచ్ కొండ్ర రాజయ్య పాలక సేవలను వైస్ ఎంపిపి పులికోట రమేష్ కొనియాడారు. గురువారం 2018 లో జరిగిన గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొంది ఐదు సంవత్సరాలు పుట్టిన గ్రామానికి గ్రామ సర్పంచ్ గా కొండ్ర రాజయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామానికి చేసిన అనేక అభివృద్ధి పనులు గ్రామ అభివృద్ధి చిరకాలం పాలకవర్గం పేరు నిలిచి ఉండే విధంగా కోట్లాది రూపాయలతో సర్పంచ్ రాజయ్య పాలకవర్గ సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచాడని సర్పంచ్ రాజయ్య సేవలను పాలకవర్గ సేవలను కొనియాడారు. తాజా, మాజీ పాలకవర్గ సర్పంచ్ సభ్యులను వారి సేవలను గుర్తించి సన్మానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ సర్పంచ్ కొండ్ర రాజయ్య, ఉప సర్పంచ్ మల్లారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ తాజా, మాజీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో ప్రవేశం కొరకు ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవాలి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో మోడల్ స్కూల్ పాఠశాలలో ప్రవేశాలకు ప్రభుత్వం ఇది వరకే తేదీలు ప్రకటించడం జరిగిందని, 2024 – 2025 విద్యా సంవత్సరంకు 6,7,8,9,10 వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఫిబ్రవరి 22వ తేదీలోపు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి. జావిద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## యువకుల రక్తదానం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రవీణ్ నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్న మన్నెగూడెం గ్రామానికి చెందిన గంగుబాయికి ఓ –పాజిటివ్ రక్తం అవసరమని తెలిపారు. ఆ ఆస పత్రి ల్యాబ్ టెక్నిషియన్ రుద్ర సురేష్ సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు సమాచారం అందించగా, ఆత్మనగర్‌కు చెందిన చిలివేరి సుమన్‌గౌడ్, స్థానిక సాహితి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జ్యోతి అనే మహిళలకు రక్తం అవసరం కాగా, సేవాదళ్ కార్యదర్శి మహ్మద్ సోహెల్, వనతడుపుల జయప్రకాష్‌లు రక్తదానం చేసి ఆదుకున్నారు. రక్తదానాలు చేసిన యువకులను ఆస్పత్రి వైద్యులు, రోగి బంధువులు, సేవాదళ్ సభ్యులు అభినందించారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు 30వేలు విరాళం అందించిన అక్కపాక నర్సయ్య

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని కొలనూర్ సమ్మక్క సారలమ్మ జాతరలో దర్శనం కోసం క్యూలో నిలబడే స్టాండ్ నిర్మాణం కోసం కొరకు బసంత నగర్ గ్రామస్థులైన అక్కపాక నర్సయ్య 30వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొలనూర్ సమ్మక్క సారలమ్మ దేవతలు ఎంతో మహిమ గలవని కోరుకోగానే మొక్కులు తీర్చే దేవతలు కొలనూర్ సమ్మక్క సారలమ్మ దేవతలే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్యామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఢిల్లీ శంకర్, కాంగ్రెస్ నాయకులు గాజుల శివ శంకర్, మద్దెల గట్టు యాదవ్, కొండయ్య, శ్రీచరణ్, గడ్డం రాజ్ కుమార్, బన్ని, తుమ్మల మల్లయ్య, కొలిపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్ కార్యక్రమాలు వేగవంతం చేయాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సెర్ప్ కార్యక్రమాలు టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని జిల్లా సెర్ప్ ఫైనాన్స్ అధికారిణి విజయభారతి,జిల్లా సెర్ప్ మార్కెటింగ్ అధికారి మల్లేశం అన్నారు.బ్యాంక్ లింకేజి టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని,ఎన్‌పిఎలు లేకుండా చూడాలని,ఎంటర్ ప్రైజెస్ గ్రౌండింగ్ కూడా పూర్తి చేయాలని,సిహెచ్‌సి సెంటర్ మంచిగా నడిపించేలా చూడాలని,ఆడిట్ కోసం సమాఖ్య పుస్తకాలు అన్ని రకాల అంశాలతో పూర్తిస్థాయిలో తయారుచేసి ఉంచాలని,లోకోస్ అప్ అప్డేషన్ విఏలతో పూర్తి చేయాలని,ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు సెర్ప్ సంబంధించిన అంశాలు సిబ్బంది అందరు పూర్తి స్థాయిలో పూర్తి చేయాలని,అలాగే గ్రామాల్లో జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని, కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. ఏపియం వి.గంగాధర్, సిసిలు బి.రవీందర్, పి.గంగారాం, బి.శ్రీనివాస్, పి.విద్యా సాగర్, సిబ్బంది పద్మ, సురేందర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## శ్రీ చైతన్య టెక్నో విద్యార్థులకు క్రీడలలో బంగారు పథకాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా కేంద్రం కృష్ణనగర్‌లో గల చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులైన బాలబాలికలు తమిళనాడు శీలం జిల్లాలో జరిగిన థర్డ్ నేషనల్ రెడ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడి బంగారు పథకాలను సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ టి.సచిన్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో కూడా మేటిగా ఉండడం చాలా గర్వంగా ఉందని ఆయన అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు ఇలాంటి పోటీలలో గెలవడం వలన భవిష్యత్తులో వారికి ఈ సర్టిఫికేట్ ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఘన విజయానికి కారణమైన పాఠశాల పిటిలైన ఇందిరాల వంశీ కిషోర్, కొమ్మురాజుల అజయ్‌కుమార్,ఈసిఎ ఇంచార్జి పుష్పలతను ప్రత్యేకంగా అభినందించారు.ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల డీన్ శ్రీనివాస్,సిబ్యాచ్ ఇంచార్జి వంశీకృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజారాం పటేల్ 179 జయంతి సందర్భంగాఉచిత మెడికల్ క్యాంప్

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల రాజారాంపల్లి ఈ రోజు గ్రామ వ్యవస్థాపకుడు రాజారాం పటేల్ 179వ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును గ్రామ ప్రజలు దాదాపు 150 మంది రక్త పరీక్షలు డాక్టర్ సలహాలు ఈసిజిలు చేయించుకున్నారు.జయంతి సందర్భంగా రాజారాం పటేల్ విగ్రహం వద్ద ఎంపిడివో గ్రామ ప్రత్యేక అధికారి సంజీవరావు,తహశీల్దార్ మెండె ఉదయ్‌కుమార్,ఎంపిటిసి చుట్టు ప్రక్కల గ్రామాల సర్పంచులు ప్రజలు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాజారాం పటేల్ ఏలేటి వంశీయులు ఘనంగా నిర్వహించారు.ఇందులో రాజారాం రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి శైలేందర్‌రెడ్డి, విజయ మోహన్‌రెడ్డి, చంద్రరెడ్డి, వెంకటరెడ్డి,లచ్చిరెడ్డి,బంధువులు పాల్గొన్నారు.

## అంబారిపేట్‌లో క్రికెట్ క్రీడాకారులకు టీషర్టుల పంపిణీ చేసిన ఎంపిటిసి

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన క్రికెట్ యూత్ అసోసియేషన్ సభ్యులు టోర్నమెంట్‌లో పాల్గొనడానికి టీషర్టులు పంపిణీ చేయాలని గ్రామ ఎంపిటిసి సభ్యురాలు జాడి సుజాత రాజేశంను కోరగా వెంటనే స్పందించి గ్రామంలోని క్రికెట్ ఆటగాళ్ళయిన యూత్ సభ్యులకు జెర్సీ టీషర్ట్‌లను గురువారం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ క్రికెటర్స్ యూత్ అసోసియేషన్ సభ్యులంతా ఎంపిటిసి సభ్యురాలు జాడి సుజాత రాజేశంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు ఎలుక భగవాన్ యాదవ్, క్రికెటర్స్ టీం కెప్టెన్ గుమ్ముల వెంకటేష్,కోమటిపల్లి రాము,రాజేష్,మెడపట్ల రవితేజ,ఆరెల్లి ముఖేష్,పల్లికొండ కొమురయ్య,ఆరెల్లి విగ్నేష్,ఆరెల్లి అజయ్,జెట్టి మహేష్‌తో పాటు క్రికెట్ క్రీడాకారుల యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై సీనియర్ సిటిజెన్స్ అవగాహన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచనల మేరకు జగిత్యాల పట్టణంలో పలు వార్డుల్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ప్రతినిధులు అవగాహన కల్పించారు. గురువారంజిల్లా వ్యాప్తంగా జిల్లా మండలాల్లో గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో సహకారాన్ని అందిస్తూ పాల్గొనాలని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తమ అసోసియేషన్ ప్రతి నిధులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,ఎండి యాకూబ్,పి.అశోక్‌రావు, ప్రకాష్‌రావు, పి.సతీష్,రాజ్, మానాల కిషన్,సింగం గంగాధర్, బి.కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## బిసిల సంక్షేమం కోసం 25 వేల కోట్లు కేటాయించాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో రాష్ట్రంలోని బిసిల సంక్షేమం కొరకు 2024-25 రాష్ట్ర బడ్జెట్‌లో 25 వేల కోట్లు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం డిమాండ్. రాష్ట్ర అసెంబ్లీ సమా వేశాల్లో ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లో రాష్ట్రంలోని బిసిల సంక్షేమం కొరకు 2024-25 రాష్ట్ర బడ్జెట్‌లో 25 వేల కోట్లు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది.ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయంలో 2008లో ప్రవేశపెట్టిన పూర్తి రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేసి 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం సగం ఫీజులు ఇస్తూ విద్యార్థుల గొంతు కోసిందని విమర్శించారు.బిసి కార్పోరేషన్ల నుండి బిసిలందరికీ సబ్సిడి రుణాలను అందించాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు తిరుపురం రాంచందర్,యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ స్మామాట్,బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్,రాష్ట్ర కో ఆర్డినేటర్ ఋషికేష్,బిసి నాయకులు తిరుపురం శ్రవణ్‌కుమార్,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్‌కుమార్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో రాష్ట్రంలోని విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు కళ్యాణ్‌కుమార్ కోరారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగానికి నిధులు కేటాయించ కుండా, విద్యారంగాన్ని చిన్నచూపు చూపించిందని ఆరోపించారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రియంబర్స్ మెంట్ రాక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గురుకులాలు, కేజీబీవీ వసతి గృహాలు అద్దె భవనాల్లో నడుస్తూ, మెస్ కాస్మోటిక్ చార్జీలు రావడంలేదన్నారు. ఈ సారయిన రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించి విద్యారంగ సమస్యలపై దృష్టి కేంద్రిక రించాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన అములు చేయాలని కోరారు.



## ఎంపి అరవింద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ మాట్లాడుతూ ఎంపి అరవింద్ పార్టీలో ప్రతి కార్యకర్తను తన సొంత కుటుంబ సభ్యులవలె చూసుకుంటున్నాడు అని ప్రతి ఒక్క కార్యకర్త సీనియర్ జూనియర్ అని కాకుండా తన సొంత డబ్బుతో ఆర్థిక సాయం చేస్తూ ప్రతి ఒక్కరికి పెద్దన్న వలెచూసుకుంటున్నాడు.అని అలాగే కార్యకర్తకు అందుబాటులో వున్నాడు కాబట్టే ఈ రోజు జగిత్యాల నియోజకవర్గంలో 42 వేలపై చిలుకు ఓట్లు వచ్చాయని అన్నారు.ఎంపి అరవింద్ యొక్క దిష్టి బొమ్మ దహనం చేసిన వారిపైరాష్ట్ర కమిటీ క్రమ శిక్షణ చర్య తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ,జిల్లా,నలువాల తిరుపతి,సుంకెటి దశరథ్‌రెడ్డి,పెద్దగంగారాం,జుంబర్తి దివాకర్,పవన్‌సింగ్,రామ్‌రెడ్డి,బెజ్జంకి ప్రవీణ్,సాంబరి కళావతి పాల్గొన్నారు.

## కొండాపురం లెజెండ్ క్రికెట్ టీం యూత్‌కి టీషర్టు బహుకరణ

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన టిపిసిసి మెంబర్ వెల్గటూర్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి కొండాపూర్ క్రికెట్ టీం లెజెండ్ యూత్ సభ్యులు మన్నె జితేందర్ లక్ష్మినారాయణ,పవన్,సురేష్,శ్రీహరి,నంది,చిరంజీవి,రూపేష్,మన్నె రాజు,క్రికెట్ టీంకు జెర్సీ టీషర్ట్స్ అందజేశారు.వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

# మెట్‌పల్లి వార్త



# జగ్గాసాగర్‌లో బిజెపి గావ్ ఛలో బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమం



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా సాధించిన అసాధారణ అభివృద్ధి గురించి ప్రధాన మోడీ నాయకత్వంలో బిజెపి నేతృత్వంలో జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ అడ్డా, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిల మార్గదర్శకత్వంలో గావ్ ఛలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం బిజెపి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి అధ్యక్షతన మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో జరుగుతున్న కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల బిజెపి నాయకుడు సురభి నవీన్‌కుమార్ గురువారం ఇంటింటికి, వివిద వ్యాపారుల వద్దకు వెళ్ళి మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు నరే ంద్ర మోడీ పరిపాలన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పేద ప్రజల సంక్షేమం, మహిళ సాధికారత, అంతర్గత, బాహ్య భద్రత, సాంస్కృతిక పునరుద్ధరణ విదేశాల్లో, భారతదేశ గౌరవాన్ని పెంచడం వంటి అనేక రంగాలలో భారత దేశం ఖ్యాతిని పెంపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోగ గంగాధర్, సీనియర్ నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, జలంధర్, శంకర్, బత్తుల సంజీవ్, చుక్క సాగర్, మెడిచెల్మల రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అవినీతికి పాల్పడుతున్న బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు జాగ్రత్తగా ఉండండి

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
అవినీతికి పాల్పడుతున్న బిఆర్‌ఎస్ కౌని ్సలర్లు జాగ్రత్తగా ఉండాలని అవినీతికి సంబంధించిన ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ యూత్ పట్టణాధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ గురువారం విలేకరుల సమావేశంలో హెచ్చరించారు. ఈ మేరకు జెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ మెట్‌పల్లి పట్టణంలో కొందరు బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు తమ పదవిని అడ్డుపెట్టుకుని అవినీతికి, బెదిరింపులకు, దోపిడికి పాల్పడుతున్నారాన్నారు. పట్టణంలో నూతనంగా ఇండ్లు, వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్న వారిని సెట్‌బ్యాక్, ప్లానింగ్ ప్రకారం లేదని మున్సిపల్ అధికారులను అడ్డుపెట్టుకుని అడిగినంత డబ్బులు ఇవ్వాలని లేని పక్షంలో నిర్మాణాలను అడ్డుకుంటామని అధికారులతో కూల్చివేయిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారాని తెలిపారు. ఇలాగే బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు తమ పద్దతిని కొనసాగిస్తే ఇట్టి వ్యహారంపై అధారాలతో సహా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లూరి వెంకటేష్, కొంద్ర అరుణ్,

## చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడితే చర్యలు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
గ్రామల్లో ఎవరైనా చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడితే చర్యలు తప్పవని తహసీల్దార్ శేఖర్, సిఐ లక్ష్మినారాయణలు పేర్కొన్నారు. మండలంలోని ఆత్మకూర్ గ్రామస్థులు, గౌడ కులాస్థులకు మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సమావేశం ఏర్పాటు చేసి తహసీల్దార్, సిఐలు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆత్మకూర్ గ్రామస్థులు బహిష్కరణ విధించారాని పోలీసులకు గౌడ కులాస్థులు ఫిర్యాదు చేయగా...తమపై గౌడ కులాస్థులే తప్పుడు ఫిర్యాదు చేశారాని ఆత్మకూర్ గ్రామాభివృద్ధి కమిటి, గ్రామస్థులు మంగళవారం డిఎస్పికి వినతి పత్రం సమర్పించగా...వారితో సమావేశమై...గౌడ కులాస్థులు, గ్రామస్థులు అందరూ ఒకరికొకరు సఖ్యతతో మెదళాలని సిఐ సూచించారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి, తదితరులున్నారు.

## ఘనంగా కోట కిషన్ ఆత్మీయ సమ్మేళనం



**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**
పట్టణంలోని ఆర్‌బి ఫంక్షన్ హాల్‌లో బుధవారం రాత్రి కోట కిషన్ ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోట కిషన్ తనయుడు కోట సుమన్ నూతనంగా ఆర్యవైశ్య పట్టణాధ్యక్షుడిగా ఎన్నికైన మైలారపు రాంబాబుని, రాంబాబు నియమించిన వివిధ సంఘాల అద్యక్ష, కార్యదర్శులను, కోశాధికారులను, సంయుక్త కార్యదర్శులను, ఆర్గనైజింగ్ సెక్రటరిలను, గౌరవాధ్యక్షులను, వాడకట్టు సంఘాల అధ్యక్షులను, ఆర్యవైశ్య పాత్రికేయులను, కోట సపరివారానికి పురోహితులు మారుతిశర్మ, భాస్కరశర్మల సమక్షంలో పూలదండలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, గౌరవాధ్యక్షులు కోట సుమన్‌ను పూలదండలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షుడు మహాజన్ నర్సింలు మాట్లాడుతూ సంఘ సభ్యులందరూ సంఘటితంగా ఉండి ముందుకెళ్తేనే సంఘ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘ పట్టణాధ్యక్షుడు మైలారపు రాంబాబు మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని ఆధునికరణ చేయడానికి అందరి సహకారంతో ముందుకెళ్తానని ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షులు మైలారపు లింబాద్రి, దొంతుల రాజ్‌కుమార్, సంఘ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ మంత్రిని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
హైదరాబాద్‌లోని సచివాలయంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, పట్టణ, మండలాధ్యక్షుడు జెట్టి లింగం, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి సన్మానం

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



ఢిల్లీలో జనవరి 26న గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పరేడ్‌కి సెలెక్ట్ అయినా గుగ్లావత్ యశస్విని మండలంలోని వివి రావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పలువురు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ రాజు, వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ జోగుల మమత రాజేష్, తోట మోహన్, గుగ్లావత్ రాజేంధర్, యశస్విని తల్లిదండ్రులు గూగ్లావత్ రమేష్'లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ


**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**



మండలంలోని యామాపూర్ గ్రామం లో రూ.5లక్షల నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపిటిసి బోరిగాం వివేకవర్ధిని గురువారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఇట్టి నిర్మాణ పనులకు ఎన్ఆర్ఈజిఎస్ నుండి నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పొనుకంటి వెంకట్, ఎంపిటిసిలు తిమ్మని రాములు, ఖైలేష్, నాయకులు డబ్బా మాజీ ఉపసర్పంచ్ భూస రాజేష్, వెంకట్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రాజరెడ్డి, సుదర్శన్, బోరిగం మహేష్, క్యాతం తిరుపతిరెడ్డి, తలారి ఆనంద్, పల్లె రాజన్న, తదితరులు పాల్గొన్నారు.


## ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన జువ్వాడి

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉమ్మడి జిల్లా కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గురువారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు కలిశారు. కోరుట్ల నియోజకవర్గంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ప్రతిపాదన మేరకు నియోజకవర్గంలో గతంలో రెండు కోట్ల రూ.ల మేర సిసి రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసినందుకు జువ్వాడి కృష్ణారావు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి,సహకరించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, పట్టణ, మండలాధ్యక్షులు జెట్టి లింగం, అల్లూరి మహేంధర్‌రెడ్డి, నాయకులు అంజిరెడ్డి, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మాండవ్య నది తీరాన మాఘమావాస్య జాతర

**- ముస్తాబయిన ఆలయం - నేడు మల్లారెడ్డిపేటలో శ్రీ వీరాంజనేయ జాతర**




**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ప్రకృతి సోయగాలతో కనువిందు చేసే పచ్చని చెట్లు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయత ఉట్టిపడే ప్రశాంత వాతావరణంలో గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలోని మాండవ్య నది తీరాన వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి జాతర శుక్రవారం కన్నుల పండువగా సాగనుంది. ప్రతి ఏటా మాఘమావాస్య పర్వదినాన ఇక్కడ అంగ రంగ వైభవంగా జాతర జరగనుంది. జాతర పురస్కరించుకుని ఆలయం రంగు రంగులతో ముస్తాబయింది. పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు శ్రీ వీరాంజయనేయస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని జాతర వేడుకలలో పాల్గొంటారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా సజీవ విగ్రహరూపాలున్న ఆలయం కాకతీయుల కాలంనాడు నిర్మించినట్లుగా చెబుతారు. ఈ అతి ప్రాచీన ఆలయం ఆ ప్రాంతంలో ఎంతో ప్రసిద్ది చెందింది. రెండంతస్థుల రాతి కట్టడంతో శివరామకేశవులకు నిలయమై, దైవ దర్శనానికి వచ్చే భక్తుల విడిదికై అప్పట్లోనే గదులను నిర్మించారు. ఎగువ మానేరు రెండు పాయలుగా చీలిపోయి ఆ మధ్యలో ఎత్తైన బండరాయిపై ఆలయం నెలకొనివుంది. 216 ఫీట్ల ఎత్తైన పెద్ద రాతి స్థంభాలతో ఆలయం నిర్మించారు. ఆలయ సముదాయంలోని దేవతా విగ్రహాలు, శివాలయం ముందున్న నంది విగ్రహం నాటి శిల్పాకళా చాతుర్యాన్ని చాటిచెబుతన్నాయి. ఈ గ్రామానికి భీమునిమల్లారెడ్డిపేట అనే పేరును ప్రసాదించిన కాలం నుండి ఒక కథ ప్రచారంలో ఉంది. మహాభారత కాలంలో పంచ పాండవులు వనవాసం చేస్తూ ఇక్కడి నది పరిసర ప్రాంతాలకు వచ్చినట్లు ఈ ప్రాంతం వారు చెబుతుంటారు. వారు ఆట ఆడుతుండగా ఒక వస్తువు (బంతి) వచ్చి రెండు బండల మధ్య పడిపోగా భీముడు ఆ బండను బలంగా పైకి ఎత్తి ఇరికిన బంతిని తీసినట్లు ఇక్కడి వారు అంటుంటారు. అందుకు నిదర్శనంగా ఇక్కడ ఉన్న రాతి గుహను చూపిస్తారు. అప్పటి నుండి గ్రామానికి భీమునిమల్లారెడ్డిపేట అని పేరు వచ్చినట్లు పూర్వీకులు పేర్కొంటారు. ఇక్కడి వీరాంజనేయస్వామి 10 ఫీట్ల ఎత్తు కలిగి నిట్టనిలువుగా ఏలాంటి ఆధారం లేకుండా నిలబడి గంభీర వదనంలో కనిపిస్తాడు. ఇక్కడి విగ్రహా స్థాపనకు విషిష్టత ఉందని చెబుతారు. జీవకళ ఉట్టిపడేలా రాష్ట్రంలేనే ఎక్కడ కనిపించనటువంటి నిరాధారమైన గంభీర ముఖవందనంతో కనిపించే అంజనేయ స్వామి విగ్రహం ఇక్కడ ఉండడం విశేషం. ప్రతి సంవత్సరం మాఘమావాస్య రోజున ఇక్కడ వీరాంజనేయ జాతర ఘనంగా జరుపుకుంటారు. ఎంతో మహిమ గల ఆలయానికి మాములు రోజుల్లోనే వందల సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకొని వెళ్తుంటారు. హనుమాన్ భక్తులు ఇక్కడే మాలధారణ చేస్తుంటారు. భక్తులు స్నానం చేయడానికి ఇక్కడ ఒక గుండాన్ని అప్పట్లోనే ఏర్పాటు చేశారు. మాఘమావాస్య రోజున పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది భక్తులు గుండంలో స్నానాలు ఆచరించి అంజనేయస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. ఎంతో ప్రాచుర్యం పొందిన ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని ప్రజలు చేసిన విజ్ఞప్తులు నేటికి నెరవేరడంలేదు. ఇటివల ఇక్కడ భారి ఎత్తు కల్గిన నూతన అంజనేయస్వామి విగ్రహన్ని నెలకొల్పారు. జాతర పురస్కరించుకుని ఆలయాన్ని రంగు రంగులతో తీర్చిదిద్దారు. పరిపర ప్రాంతాల నుండి జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి దర్శించుకుని వెళ్తుంటారు. జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా ఆలయ కమిటీతో పాటు గ్రావస్థులు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మండల కేంద్రంలోని మానేరు నది తీరాన ఉన్న లింగన్నపేట వాగు శివారులో ఘనంగా జరిగే అంజనేయస్వామి జాతరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక్కడ పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని జాతరలో పాల్గొనున్నారు.

# ఘనంగా ఆర్విన్‌ట్రీ 8వ వార్షికోత్సవం




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ ఆర్విన్‌ట్రీ పాఠశాలల 8వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యావిధానంలో ఎన్నో మార్పులు వచ్చినప్పటికీ ఎప్పటికప్పుడు ఆ మార్పులకు అనుగుణంగా విద్యా ప్రమాణాలకను పెంచుకుంటూ 8 సంవత్సరాలుగా, భగవతి పాఠశాల 30 సంవత్సరాలుగా విద్యా సేవలందిస్తున్న ఆర్విన్‌ట్రీ పాఠశాలల వార్షికోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా కోర్టు 3వ అడిషనల్ జిల్లా జడ్జీ నీరజ ముఖ్యఅతిధిగా కరీంనగర్ పట్టణ మేయర్ సునీల్‌రావు అతిధులుగా, ప్రముక రచయిత వారాల ఆనంద్, పాఠశాలల చైర్మన్ రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమంలో జిల్లా జడ్జీ నీరజ మాట్లాడుతూ.. విద్యావ్యవస్థలో భగవతి, ఆర్విన్‌ట్రీ పాఠశాల చేస్తున్న వినూత్న కార్యక్రమాలు చాలా ఆదర్శమని కొనియాడారు. అనంతరం అతిధులుగా వారు తమ అభినందనలను తెలిపారు. పాఠశాలల చైర్మన్ రమణారావు మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యానందించడానికి మేము సదాముందుంటామని, తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని అన్నారు. అనంతరం విద్యార్థులు చక్కని వేషదారణలతో కూడిన నృత్యాలు ఆహుతులను ఎంతగానో అలరించింది.

# ఘనంగా సైన్స్ దినోత్సవం



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** జాతీయ సైన్స్ దినోత్సవం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో గురువారం సైన్స్ దినోత్సవం నిర్వహించారు. సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలకు చెందిన విద్యార్థులకు పాటలు, కవితలు, చిత్రలేఖనం, ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. పాటలు, కవితలు, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు జెసిక, శివలాలిత్య, శ్రావణి, వైష్ణవిలు జిల్లా స్థాయిలో జరుగబోయే పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి చంటి గంగారాం మాట్లాడుతూ సైన్స్ యొక్క ప్రాముఖ్యతను మరియు నేటి జీవితంలో కాలుష్యాన్ని తగ్గించడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పద్మాదేవి, లక్ష్మణ్, రమ, రాజేశ్, మనోహర్, దేవరాజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడకారులు నైపుణ్యాన్ని ప్రదర్శిస్తు క్రీడల్లో రాణించాలి




**- మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం చక్రపాణి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** క్రీడకారులు నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. గురువారం జిల్లా కబడ్డి అసోసియోషన్ అధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ క్రీడల్లో గెలపు ఓటమిలు సహజం అని క్రీడల్లో రాణించాలని అన్నారు. జట్టు విజయం కొసం ప్రయత్నించినప్పుడే కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని అన్నారు. టోర్నమెంటుల్లో విజేతులుగా నిలిచిన వారు ఈ నెల 16 నుండి 19 వరకు సూర్యపేటలో జరిగే రాష్ట్ర స్థాయి 33వ సబ్ జూనియర్ టోర్నమెంట్‌లో కబడ్డి పోటిలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. కబడ్డి పోటిలో ఆడి జిల్లాకు పేరు తీసుకరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ్డు రాములు, తిరుపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మల్లారెడ్డి, ముస్తాపా, ప్రభాకర్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపనలు

**రాష్ట మంత్రికి,జిల్లా కలెక్టర్ కు తప్పుడు పిర్యాదు**

**శిలాపలకాల తొలగింపు పై మాజీ సర్పంచ్ ఓదెలు ఆగ్రహం**

**రామగిరి-ప్రభాతవార్త :** కాంగ్రేస్ అధికార దుర్వినియోగం, అధికారుల అత్యుత్సాహంతో గ్రామాల్లో సమస్యలు సృష్టిస్తున్నారని నాగేపల్లి తాజామాజీ సర్పంచ్ కొండవేణ ఓదెలు ఆరోపించారు. గురువారం నాగేపల్లి గ్రామంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తమ హయాంలో వేసిన శిలాపలకాలను తొలగించడం పట్ల ఆయన ఆక్షేపన వ్యక్తం చేశారు. బీఆరెస్ ప్రభుత్వ హయాంలో డిఎంఎఫ్‌టి, సిఎస్ఆర్, జడ్పీ, మండల్, జీపీ నిధులతో చేసిన అభివృద్ది పనులకు సంబందించిన ప్రారంబోత్సవాలు ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే చేపట్టి శిలాపలకాలు ఏర్పాటు చేస్తే తాము నూతన గ్రామపంచాయతీకి శంకుస్థాపన చేశామని ఎంపీపీ, నాగేపల్లి మాజీ సర్పంచ్ కలిసి అధికారులకు తప్పుడు ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. ఈ విషయంగా ఎలాంటి విచారణ చేపట్టకుండానే కాంగ్రేస్ అధికార దుర్వినియోగానికి అధికారులు అత్యుత్సాహంతో వంతపాడుతూ శిలాఫలకాలను కూల్చడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. కాంగ్రేస్ అధికారంలోకి వస్తే సమస్యలు పెరుగుతాయని తాము గతంలో చెప్పిన విధంగానే వారు నిరూపిస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రేస్ నాయకులు వారి మంత్రి ద్వారా గ్రామానికి అధిక నిధులు తీసుకవచ్చి వాడకో శిలాఫలకం పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని, కానీ కాంగ్రేస్ ప్రభుత్వానికి సంబంధం లేకుండా గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ది పనుల శిలాఫలకాలను తొలగించడం వారి రెచ్చగొట్టే రాజకీయాలకు నిదర్శనమన్నారు. అధికారులు కాంగ్రేస్ నాయకులకు పాలెర్లలాగ కాకుండా ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. దౌర్జన్యంగా తాము గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను కూల్చిన అధికారులపై, తప్పుడు ఫిర్యాలు చేసిన నాయకులపై చట్టపరంగా పోరాటం చేస్తామని, అదికారులను కోర్టుకీడుస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ మండల అధ్యక్షుడు శంకేశి రవిందర్, బీఆరెస్ గ్రామ అద్యక్షుడు గద్దల శంకర్, ఉప సర్పంచ్ అనిల్, బీఆరెస్ యూత్ మండల అద్యక్షుడు కొండవేన సుధాకర్, ఆలయ కమిటి చైర్మన్ వేగోళపు శ్రీనివాస్, నాయకులు దుద్దిళ్ళ రాజు, కొండవేన ప్రభాకర్, మల్యాల సారయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎండి మంజూర్ ను సన్మానించిన పెద్దమ్మతల్లి ఆలయ కమిటి

**రామగిరి-ప్రభాతవార్త :** రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ముదిరాజ్ కులపెద్దలు, ఆలయ కమిటి ఆహ్వానం మేరకు ముదిరాజ్ ల కుల దైవం పెద్దమ్మతల్లి ఆలయం మొదటి వార్షికోత్సవం కార్యక్రమంలో లొంకకేసారం తాజామాజీ సర్పంచ్ ఎండి మంజూర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆలయ నిర్మాణానికి తనవంతు ఆర్థిక సాయం అందజేసినందుకుగాను ఎండి మంజూర్ ను ప్రత్యేకంగా అబినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం,పట్టాభిషేకం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని జగదాలయ ఆధ్యాత్మిక బృందం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం,పట్టాభిషేకం జరిగింది. ఈ సందర్భంగా అయోధ్య బాల రాముడు ప్రాణ ప్రతిష్ట జరిగిన శుభ సందర్భంగా జగిత్యాలలో మూడు రోజుల పాటు వైభవంగా అఖండ హనుమాన్ చాలీసా ఆహోరాత్ర పారాయణం మహాయజ్ఞం,లక్ష తమలపాకులతో ఆంజనేయ స్వామి వారికి అర్చన నిర్వహించారు. గురువారం శ్రీ శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు, భారతి తీర్థ పురస్కార గ్రహీత డా.బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి,వేణుగోపాలచారి కౌశిక గార్లచే వాసవి గార్డెన్స్‌లో ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో శ్రీ సీతారామ కళ్యాణం పట్టాభిషేకం, వేధ మంత్రోత్స వాల మధ్య కళ్యాణ పూజ క్రతులను వేద బ్రహ్మణోత్తములచే నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష సంఖ్యలో పట్టణంలోని మహిళలు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించి నేర్తానందవంతులయ్యారు. అనంతరం స్వామి అమ్మలను భక్తులు దర్శించుకొని ఒడు బియ్యాన్ని స్వామి అమ్మవార్లకు సమర్పించారు. విచ్చేసిన భక్తులకు స్వామి అమ్మవార్ల కళ్యాణ అక్షింతలను అందజేసి తీర్థ ప్రసాదాలు అన్న కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చెట్ల చంద్రశేఖర్, కోటగిరి శ్రవన్‌కుమార్,మార కైలాసం,బోనగిరి రాంనారాయణ, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలి

**- సింగరేణి ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడంలో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమష్టి కృషితో భద్రతతో విధులు నిర్వహించాలని, నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలని ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాల్లో భాగంగా ఆర్జీ 3 ఏరియాలోని సిహెచ్‌పిలో గురువారం నిర్వహించిన సమావేశానికి ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని, నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడంతోపాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమష్టి కృషితో అందరూ భద్రతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సింగరేణి సాధిస్తున్న ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్‌పి.



ఎలీషా, ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధాకృష్ణ, ఎన్.రమేష్, డిజిఎం ఐఇడి కె.చంద్రశేఖర్ రెడ్డి, డిజిఎం సిహెచ్‌పి కాశీ విశ్వేశ్వర్ రావు, డివైపిఎం కె.మారుతి, డిప్యూటీ ఫైనాన్స్ మెనేజర్ జి.శ్రావణ్ కుమార్, మెనేజర్ ఉదయ్ హరిజన్, ఎఐటియుసి ప్రతినిధి కె.రాజయ్య, ఐఎన్‌టియుసి ప్రతినిధి కిషన్ నాయక్, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు అధునాతన టెక్నాలజి సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**- జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టిస్**





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు అధునాతన టెక్నాలజి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం సర్దాపూర్ బెటాలియంలో వార్షిక మొబైలైజేషన్‌లో భాగంగా ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ ప్రాక్టిస్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ అన్ని రకాల ఆయిద పరిజ్ఞనం కూడా కలిగి ఉండాలని సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. శిక్షణలో నెర్పించిన మెలకవులను శ్రద్దతో అభ్యసించి సమయానులకూలంగా శాంతి భద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పి అభినందిచారు. ఈ శిక్షణలో డిఎస్పిలు ఉదయ్ రెడ్డి, నాగేనంద్రచారి, రవికుమార్, సిఐ రఘుపతి, సదన్ కుమార్,శిశిదర్ రెడ్డి, కరుణాకర్, కిరణ్, ఆర్ఐ యాదగిరి, మధకర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివో ఇగ్నైట్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డు గ్రాండ్ ఫినాలేకు ఎంపికైన పారమిత విద్యార్థిని

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శుభశ్రీ సాహు తన శాస్త్రీయ ఆవిష్కరణలకు గాను వివో ఇగ్నైట్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ గ్రాండ్ ఫినాలేకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. మొదట ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 20వేల మంది విద్యార్థులు వారి ఆలోచనలతో పాల్గొనగా రెండవ దశకు 200 ఉత్తమ ఆలోచనలు ఎంపిక చేయబడ్డాయి. ఈ 200 ఆలోచనల నుండి 25 ఉత్తమ ఆలోచనలు మూడవదశకు ఎంపిక చేయబడ్డాయని, మూడవదశకు ఎంపికైన 25 ఉత్తమ ఆలోచనల నుండి 10 ఉత్తమ ఆలోచనలు వివో ఇగ్నైట్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డు ఫినాలేకు ఎంపిక చేయబడ్డారని తెలిపారు. వివో ఇగ్నైట్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డ్స్ 2023 గ్రాండ్ ఫినాలేను వివో గ్లోబల్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఎన్‌సిఈఆర్‌టి-సిఐఈటీ, ఐ-హబ్ దివ్యసంపర్క్ ఇన్నోవేషన్ సెంటర్, ఐఐటీ రూర్కీ, ఉత్తరాఖండ్‌ల సహకారంతో 10 ఫిబ్రవరి 2024న న్యూఢిల్లీలోని వసంత్ కుంజ్‌లో నిర్వహిస్తోందని, ఈ ఈవెంట్ సందర్భంగా టాప్ 10 నేషనల్ ఫైనలిస్ట్‌లు తమ ప్రాజెక్టులను ప్రదర్శిస్తారని, ఈ గ్రాండ్ ఫినాలే న్యాయనిర్ణేతలుగా ఉన్న ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, దేశంలోని గొప్ప సంస్థలు, ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు, ఆలోచనలను నిశితంగా అంచనా వేసి ఉత్తమ 5 ప్రాజెక్టులను జాతీయస్థాయి విజేతలుగా ప్రకటించి బహుమతులను ప్రధానం చేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు శుభశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్‌రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహులు పాల్గొన్నారు.



## సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఐజీ సుభాషిని



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లోని రిజిస్ట్రేషన్ స్టాంపుల సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాన్ని గురువారం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ సుభాషిని సందర్శించి, తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ అవుతున్న తీరును సబ్ రిజిస్ట్రర్ మక్బైద్, అలీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో కార్యాలయ సమాచారం తెలిపే సెల్ నంబర్లతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలని ఆమె సబ్ రిజిస్ట్రర్ సూచించారు. రికార్డులను పరిశీలించి ఆమె సంతృప్తి వ్యక్తం చేసారని సబ్ రిజిస్ట్రర్ మక్బూద్ అలీ తెలిపారు.

## ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని ఎరువుల దుకాణాలను గురువారం ఆకస్మికంగా తనికి చేశారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎన్. ప్రియదర్శిని, మండల వ్యవసాయశాఖ అధికారి వంశీకృష్ణ పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను సందర్శించి తనికి చేశారు. ఈ సందర్భంగా యాప్ ద్వారా తనికి చేసి నిలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలి ఎరువులను క్రయ విక్రయాలను జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు అందుబాటులో ఎరువులను ఉంచాలని సూచించారు. నకిలి విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఫిబ్రవరి 13న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు పెద్దపల్లి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్‌గా ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 13న మంగళవారం ఉదయం 11గంటలకు ప్రభుత్వ ఐటిఐ కళాశాల పెద్దపల్లిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 నుంచి 32 సంవత్సరాల వయస్సు ఉన్న డిగ్రీ లేదా ఎంబిఎ అర్హత గల యువకులు మాత్రమే జాబ్ మేళాకు హాజరు కావాలని, ఎంపికైన వారు పెద్దపల్లి జిల్లా పరిధిలో పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న వారు అన్ని సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 8985336947, 9502642441నందు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## సమ్మక్క జాతర రహదారి పనులు ప్రారంభం

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** మండలంలోని పెగడపల్లిలో జరిగే సమ్మక్క జాతర రహదారి పనులను గురువారం మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సారయ్యగౌడ్ మాట్లాడుతూ పెగడపల్లి గ్రామంలోని హుస్సేన్‌మియావాగు పరివాహక ప్రాంతంలో సమ్మక్క సారలమ్మ జాతర ఈ నెల 21 నుంచి 23 వరకు అత్యంత వైభవంగా జరుగుతుంది అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మంచినీటి సౌకర్యంతో పాటు హుస్సేన్‌మియా వాగులోని స్నానాల ఘట్టాలు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు ఈ జాతరకు వస్తున్న సందర్భంగా రహదారులను బాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి రమేష్,సుంకం మల్లారెడ్డి,నక్కల కొమురయ్య, రామచంద్రం తదితరులు ఉన్నారు.



# సంతానలేమిపై అవగాహన అవసరం



- డబ్ల్యూహెచ్ఓ నివేదికలో ఆందోళన కలిగించే విషయాలు
- ప్రతి ఆరుగురిలో ఒకరికి సంతానలేమి సమస్య
- దేశంలో 17.5 శాతం దంపతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** వివాహమైన ప్రతి మహిళ.. అమ్మా అని పిలిపించుకోవడానికి, ప్రతి పురుషుడు నాన్న అనే పిలుపు కోసం పరితపిస్తూ ఉంటారు... కానీ ఈ మధ్యకాలంలో చాలా మంది దంపతులకు వివాహమై చాలా కాలం అయినా.. పిల్లలు పుట్టక ఇబ్బంది పడుతున్నారు... కుటుంబ సభ్యులు, బంధువులు, బయట వ్యక్తులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఎంతో మనోవేధన అనుభవిస్తున్నారు.. ఈ రోజుల్లో సంతాన లేమి సమస్య దేశంలో ఎక్కువైంది. ఒక నాడు ప్రభుత్వాలు దేశ జనాభాను అదుపులోకి తీసుకురావడానికి నాన అగచాట్లు పడేవారు... కానీ నేడు వారికి అది అంత పెద్ద సమస్యగా అనిపించడం లేదు... వారు ఏ చర్యలు చేపట్టకుండానే దేశ జనాభా అదుపులో ఉంటోంది... కారణాలు ఏవి అనేది ఇప్పటికే అర్ధం అయింది అనుకుంటా.. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్(డబ్ల్యూహెచ్వో) ఇచ్చిన నివేదిక ప్రకారం దేశంలో ఇంచుమించు 17.5 శాతం మంది దంపతులు సంతాన లేమి సమస్యతో బాధపడుతున్నారు.. దేశంలో ఉన్న ప్రతి ఆరుగురిలో ఒకరు ఇన్ ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడుతున్నారని 2023 ఏప్రిల్‌లో నివేదికను విడుదల చేసింది... చాలా మంది దంపతులకు వివాహమై సంవత్సరాలు గడుస్తున్నా పిల్లలు లేక బాధపడుతున్నారు. అందుకు రకరకాల కారణాలు ఉన్నాయి... అందులో ప్రధానంగా పెళ్లిళ్ల ఆలస్యంగా జరగడం, మానసిక ఆందోళన, పని ఒత్తిడి, జీవన శైలి, ఊబకాయం, ఆల్కహాల్, స్మోకింగ్, మహిళలో నెలసరి సమస్యలు పిల్లలు కలగకపోవడానికి ప్రధాన కారణమని సంతానలేమి సమస్యపై పరిశోధనలు చేస్తున్న సంస్థలు వెల్లడిస్తున్నాయి. పిల్లలు పుట్టకపోవడానికి కారణం ఆడవాళ్లదే అన్నట్లు నిందిస్తూ ఉంటారు. నిజానికి సంతాన సాఫల్య సమస్యలను పరిశీలిస్తే మగవారిలో 40 శాతంగా, ఇద్దరిలో కలిపి 10 శాతం సమస్యలు ఉంటే, తెలియని కారణాలు 10 శాతం ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి... సృష్టికి మూలం దేవుడు, మరి ఆ సృష్టిలో మహిళలు పిల్లలకు జన్మనిస్తూ ఉంటారు.... ఒకనాడు ప్రెగ్నెన్సీ(గర్భం) అని నిర్ధారణ అయిన తరువాత వైద్యులు అవసరం అయ్యేది.. అక్కడి నుండి ఇప్పుడు టెక్నాలజీ ఎక్కడికి చేరిందంటే అద్దె గర్భం(సరోగసి) వరకు ద్వారా పిల్లల్ని కనే దశకు చేరింది అనడంలో అతిశయోక్తి లేదు... టెక్నాలజీ పెరుగుతుంది. అంతే వేగంగా నానాటికి సంతాన లేని సమస్యలు పెరుగుతున్నాయి.. పిల్లలు సాధారణంగా పుట్టని కొంతమంది దంపతులకు అభివృద్ధి చెందిన టెక్నాలజీ కారణంగా సంతాన భాగ్యం లభిస్తుంది... మరి ఈ పద్ధతి అందరికీ చేరువలో ఉందా అంటే లేదనే చెప్పుకోవచ్చు. ఇందుకు ప్రధాన కారణం పెర్టిలిటిలో ఐవిఎఫ్‌కి అయ్యే ఖర్చు... ఈ ఐవిఎఫ్ విధానం అంత కూడా ఖర్చుతో కూడుకున్న పని... ఇది పేద, మధ్య తరగతి కుటుంబాల దంపతులకు అందని ద్రాక్షగా మారింది... కరీంనగర్ జిల్లాలో పుట్టగొడుగుల ఫెర్టిలిటీ సెంటర్స్ వెలుస్తున్నాయి... ఫెర్టిలిటీ సెంటర్స్‌లో పిల్లల కోసం వచ్చే దంపతుల నుండి అందినకాడికి దోచుకుంటున్నారనే విమర్శలు సైతం వెల్లువెత్తున్నాయి. చాలా వరకు ఫెర్టిలిటీ సెంటర్స్ వ్యాపార కేంద్రాలను తలపిస్తున్నాయి.. కానీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం మాకు నెల వారి మమ్ములు వస్తే చాలు అన్న చందంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి... ఫెర్టిలిటీ సెంటర్స్‌లో కనీస వసతులు, నిబంధనలు కూడా పాటించడం లేదని విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. అయినప్పటికీ ఏ ఒక్క రోజు కూడా అధికారులు తనిఖీలకు వెళ్ళింది లేదు... ప్రధానంగా బాధితులు అయ్యే ఖర్చు ఒక వైపు అయితే మరో వైపు అవగాహనా లేకపోవడం ఒక కారణంగా చెప్పుకోవచ్చు... ప్రభుత్వం ఇప్పుడిప్పుడే ఈ సమస్యపై దృష్టి సారిస్తుంది.. హైదరాబాద్‌లో ఒక ఐవిఎఫ్ సెంటర్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ మధ్యకాలంలో ఏర్పాటు చేసింది.

**మరి అటువంటి సమస్యలపై ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ బంగారి రజనీ ప్రియదర్శినితో వార్త దినపత్రిక మాట ముచ్చట ద్వారా అందిస్తున్న ప్రత్యేక కథనం...**



నేను కరీంనగర్ నివాసిని, గత 15 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోనే గైనకాలజిస్ట్‌గా సేవలు అందిస్తున్నాను... నేను కాకతీయ మెడికల్ కాలేజీలో డిగ్రీ, పీజీ పూర్తి చేశాను.. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందించాను... గడిచిన 8 ఏళ్లుగా కరీంనగర్‌లో రజనీ ఫెర్టిలిటీ సెంటర్ హాస్పిటల్‌లో గైనకాలాజిస్ట్‌గా సేవలు అందిస్తున్నాను... ఐయుఐ, ఐవీఎఫ్ ట్రీట్‌మెంట్ అందిస్తూ ఎంతో మంది దంపతులకు జీవితాల్లో వెలుగులు నింపాను.. ప్రధానంగా చూసినట్లయితే జీవన విధానంలో మార్పులు, కాలుష్యం, తినే తిండి, ఒబేసిటీ, వయస్సు పై బడిన అనంతరం పెళ్లిలు, మద్యపానం, ధూమపానం అలవాటు వంటివి ప్రధాన సమస్యలుగా చెప్పుకోవచ్చు. వీటితో పాటు మహిళల గర్భాశయంలో సమస్యలు, పురుషులలో వీర్య కణాల లోపం వంటివి కారణాలుగా తెలుస్తోంది... జీవన శైలీలో మార్పులు చేసుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయి... పెళ్లయిన దంపతులకు సాధారణంగా రెండు సంవత్సరాల్లో పిల్లలు కలుగకపోతే వారికి ఈ విధానము ద్వారా పిల్లలు పుట్టే అవకాశం ఉంటుంది.. ఐయుఐ అనేది చాలా చిన్న ప్రొసీజర్. దీని ద్వారా చాలా తక్కువ ఖర్చుతో పిల్లలు కనే అవకాశం దంపతులకు ఉంది. ఈ పద్ధతిలో పిల్లలు పుట్టకపోతే ఐవిఎఫ్ విధానం గురించి దంపతులకు అవగాహన కలిగించి వారి అనుమతి మేరకు మాత్రమే వైద్యం అందిస్తాము... ఈ పద్ధతి కొంచెం ఖర్చుతో కుడకుంది... ఎటువంటి సందేహాలు పెట్టుకోకుండా పిల్లలు లేని దంపతులు దగ్గరలోని డాక్టర్‌ను సంప్రదిస్తే వారు పరిష్కారం మార్గాలు చెప్తారు... అదేవిధంగా ఈ పద్ధతుల ద్వారా ఎటువంటి అనారోగ్య సమస్యలు, సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు.. భయపడకుండా ప్రధానంగా ఉన్న సంతాన లేమి సమస్యను జయించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను పోషించాలని ఆకాంక్షిస్తున్నా... అదేవిధంగా ఇన్సూరెన్స్ కంపెనీలు చాలా వరకు ఉన్నప్పటికీ దేశంలో ఉన్న ఈ ప్రధాన సమస్యకు వారు పరిష్కారం చూపడం లేదు... ఏ ఒక్క ఇన్సూరెన్స్ కంపెనీలో కూడా ఈ ఫెర్టిలిటీకి ఇన్సూరెన్స్‌లో ఉచితంగా వైద్యం అందించడం లేదు... ఈ సమస్యకు వారు పరిష్కారం చుపినట్లయితే ఎంతో మంది దంపతుల జీవితాల్లో వెలుగులు నింపినవారు అవుతారు.

# ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు ప్రతినెల అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లోని అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులకు గురువారం కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సర్వర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరం అన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలపై పూర్తిస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ అవగాహన సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు, పాటించని యెడల సంభవించే ప్రమాదాల గురించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామన్నారు. కారులో ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్టు ధరించడం యొక్క ప్రాముఖ్యత, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ఇప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాముఖ్యతలు తెలిపారు. చిన్న పిల్లలు బస్సులో స్కూల్‌కి ప్రయాణిస్తుంటారని, బస్సు ఎక్కు, దిగు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఉదాహరణలతో సహా వివరించామన్నారు. విద్యార్థులతోపాటు స్కూలు బస్సులు నడిపే డ్రైవర్లకు సైతం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించామన్నారు. విద్యార్థుల్లో అవగాహన కల్పించడం వల్ల జరిగే ప్రమాదాలను తగ్గించవచ్చు అన్నారు. ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు నేర్చుకున్న విషయాలను ఇంట్లో పెద్దలకు తెలియజేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకునే చర్యల్లో భాగంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు కమిషనరేట్ వ్యాప్తంగా నిరంతరం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, కరీముల్లా ఖాన్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## చేనేత కార్మికులకు వ్రస ఉత్పత్తికి తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి కల్పిస్తాం

- చిన్న చిన్న సంఘాలకు వ్రస తయారీకి నూలు సరఫరా చేస్తాం
- చేనేత కార్మికులకు కొత్త రకం డిజైన్ల వ్రస రూపకల్పనకై శిక్షణ, సహకారం అందిస్తాం
- చేనేత సహకార సంఘాలలో ఉన్న పిపి ఖరీదు చేస్తాం
- చేనేత, జౌళీ శాఖ సంచాలకులు డాక్టర్ అలగు వర్షిని విఎస్





**కరీంనగర్, ప్రభాతవార్త:** చేనేత కార్మికుల జీవిత ప్రమాణాలు పెంచేందుకు కార్మికులకు వస్త్ర ఉత్పత్తికి తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి కల్పిస్తామని చేనేత, జౌళీ శాఖ సంచాలకులు డాక్టర్ అలగు వర్షిని విఎస్ తెలిపారు. గురువారం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో టేస్కో వస్త్ర పిపి ఆర్డర్లపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సూటింగ్, టవల్స్, కార్పెట్ రకాలలో కొత్తరకం వస్త్ర రూపకల్పనకై చేనేత కార్మికులు ముందుకు వచ్చి వారి మగ్గాల వివరాలు ఇవ్వడం ద్వారా వారికి ఆయా వస్త్ర ఉత్పత్తికి తగిన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి తగిన ఉపాధి కల్పిస్తామని తెలిపారు. కొత్త వెరైటీ, డిజైన్లు రూపకల్పనకు శిక్షణ ఇచ్చి సహకారము అందిస్తామన్నారు. చేనేత సహకార చిన్న చిన్న సంఘాలకు వస్త్ర ఉత్పత్తికి నూలు సరఫరా చేస్తామని అన్నారు. ప్రభుత్వ శాఖల నుండి టెస్కో ద్వారా ఆర్డర్లు పొంది కార్మికులకు ఉపాధి కల్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ ఇవ్వడానికి జిల్లా సహకార బ్యాంకులలో గల అడ్డంకులను తొలగించి రుణ సదుపాయం కల్పించుటకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. టెస్కో జనరల్ మేనేజర్ ఎన్.వెంకటేశ్వరరావు, ఉప సంచాలకులు వి.అశోక్‌రావు, టేస్కో టెక్నికల్ ఆఫీసర్ హిమజ్ కుమార్, డిఎంఓ వెంకటేశ్వర్లు, సహాయ సంచాలకులు ఎస్.చరణ్, సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సాంఘీక శ్రాస ప్రతిభ పోటీల్లో బ్లూబెల్స్ విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ విద్యార్థులు సాంఘీక శాస్త్ర ప్రతిభ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. ఫిబ్రవరి 3వ తేదీన జిల్లాస్థాయిలో కరీంనగర్‌లో సాంఘీక శాస్త్ర ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో బ్లూబెల్స్ పాఠశాలకు చెందిన బి.చరిష్మా 10వ తరగతి ద్వితీయస్థానం, వి.ఆశీష్, జి.సాయిస్నిగ్ధారెడ్డి 10వ తరగతి తృతీయ బహుమతులు సాధించి విజేతలుగా నిలిచారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి అభినందించి బహుమతులు అందించారు. వీరు ఫిబ్రవరి 10వ తేదీన హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికైయ్యారని, అందుకు చాలా ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# ఉచిత బస్సు ప్రయాణంతో.. ఆటోడ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయి

- ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి - అసెంబ్లీకి ఆటోలో వెళ్లిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి





**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఆటోడ్రైవర్ల గురించి ఆలోచించకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించడంతో కొన్ని లక్షల మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వారికి బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజూరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గురువారం ఆటోడ్రైవర్లకు మద్దతుగా కౌశిక్ రెడ్డి అసెంబ్లీకి ఆటోలో వెళ్లారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్‌లో బుర్ర కరుణాకర్ అనే ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకోవడం తన హృదయాన్ని ఎంతో కలిచివేసిందని అన్నారు. తాను ఆటోలో వస్తున్నప్పుడు ఉచిత ప్రయాణం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్వయంగా ఆటో డ్రైవర్లే తనతో చెప్పారని అన్నారు. కుటుంబ పోషణ కూడా చాలా ఇబ్బందిగా ఉందని తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ఆటోడ్రైవర్లకు మద్దతుగా అసెంబ్లీకి వచ్చిన తర్వాత కూడా ఆటోని అసెంబ్లీకి అనుమతించలేదని, ఆటో వారిపై ప్రభుత్వానికి ఇంత చిన్నచూపు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఆటో డ్రైవర్లు కూడా ఓటు వేస్తేనే ఈ ప్రభుత్వం ఏర్పడిందన్న విషయాన్ని మర్చిపోవద్దని ఆయన అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 21 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఎవరు అధైర్యపడి ఆత్మహత్యలకు పాల్పడవద్దని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆటో డ్రైవర్ల సమస్యలపై తప్పక ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని అన్నారు. ఆటోను అసెంబ్లీలోకి అనుమతించకపోవడంతో కౌశిక్ రెడ్డి కాలినడకన అసెంబ్లీలోకి వెళ్లారు.

# గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టిన అధికారులు



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గురువారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈనెల 7 నుండి 15 వరకు చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని మడిపల్లి గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి చెట్ల పొదలు పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ శ్రీముఖ, ఏఎన్ఎం సంధ్యారాణి, అంగన్‌వాడీ టీచర్లు భోగ కరుణ, గంగారపు అరుణ, నమిండ్ల కవిత, ఆశా కార్యకర్తలు సునీత, లత, రమ, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఉచితంగా వైద్య ఆరోగ్య శిబిరం



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కూరపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ కాన్సర్‌డే పురస్కరించుకుని గురువారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రజలకు ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా 100మందికిపైగా వార్డ్స్ సభ్యులకు మధుమేహం బిపి లాంటి వాటికి చికిత్సలు నిర్వహించారు. కొత్తగా కొందరి సభ్యులకి వ్యాధి నిర్ధారణ జరగగా, ప్రత్యేక డయబెటాలజిస్టు డాక్టర్ ఆహారపు అలవాట్లు వాటి నియం త్రణ మధుమేహం వ్యాధి వచ్చిన తర్వాత తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ప్రస్తుతం ప్రజలలో ఆహారపు అలవాట్లలో మార్పులు, శారీరక శ్రమ లేకపోవడం వలన చిన్న వయస్సులోనే షుగరు, బిపి వంటి వాటి బారిన పడుతారని అన్నారు. మధుమేహం వల్ల ఇతర అవయవాల సైతం ప్రభావం పడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ముక్కా రమేష్, డాక్టర్ కూరపాటి రమేష్, డాక్టర్ కూరపాటి రాధిక, హాస్పిటల్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, హుజూరాబాద్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## డాక్టర్ రవీందర్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారిగా నియమితులైన డాక్టర్ బి. రవీందర్ నాయక్ ని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ - బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని, అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన వ్యాధులు ఉండే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.



## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

- జమ్మికుంట ఎస్ఐ రాజేష్

జమ్మికుంట, ప్రభాత వార్త: మానేరు వాగు నుండి ఎవరైనా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే వారి పైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జమ్మికుంట ఎస్ఐ రాజేష్ హెచ్చరించారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఇసుక ట్రాక్టర్ల యజమానులకు ఎస్ఐ రాజేష్ కౌన్సిలింగ్ నిర్వహించారు. అలాగే ఎక్కువ కేసులు నమోదు అయిన వ్యక్తులపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రవి, పోలీస్ సిబ్బంది, ఇసుక ట్రాక్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

## చేనేత కార్మికులు నూతన ఉత్పత్తులపై దృష్టి సారించాలి

- చేనేత, జౌళిశాఖ సంచాలకులు అలుగు వర్షిణి



**వీణవంక, ప్రభాత వార్త:** మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా చేనేత ఉత్పత్తులు జరగాలని చేనేత, జౌళిశాఖ సంచాలకులు డాక్టర్ అలుగు వర్షిణి ఐఏఎస్ అన్నారు. గురువారం వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో చేనేత మగ్గాలను చేనేత, జౌళిశాఖ సంచాలకులు అలుగు వర్షిణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె చేనేత వస్త్రాల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కోర్కల్, జమ్మికుంట చేనేత సహకార సంఘాల వస్త్రాల ఉత్పత్తులను టెస్కో ద్వారా కొనుగోలు చేస్తామని, మారుతున్న మార్కెటింగ్ పరిస్థితులకు అనుగుణంగా మగ్గాలను ఆధునీకరించి నూతన ఉత్పత్తులను తయారు చేయడానికి తగు సూచనలను, సలహాలను చేశారు. వివిధ శాఖల ద్వారా కావాల్సిన ఆర్డర్ ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, టెస్కో జనరల్ మేనేజర్ ఎన్. వెంకటేశ్వర రావు, ఉప సంచాలకులు వి. అశోక్ రావు, టెస్కో టెక్నికల్ ఆఫీసర్ హిమజ్ కుమార్, డిఎంఒ వెంకటేశ్వర్లు, సహాయ సంచాలకులు ఎస్. చరణ్, సహకార సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్‌ల ఇన్స్టాలేషన్ కోసం

# దరఖాస్తుల ఆహ్వానం

- మండల విద్యాధికారి శ్రీనివాస్

**చందుర్తి, ప్రభాతవార్త:** ఉమ్మడి చందుర్తి మండలంలోని పలు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలకు మంజూరైన కంప్యూటర్ల ఇన్స్టాలేషన్‌కు ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చందుర్తి మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజక వర్గ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చందుర్తి, రుద్రంగి మండలాలలోని పలు పాఠశాలలకు ఒక్కొక్కటి 20వేల రూపాయల విలువ కలిగిన 109 కంప్యూటర్లు మంజూరు అయ్యాయని అన్నారు. ఇట్టి కంప్యూటర్లను ఆయా పాఠశాలలో ఇన్స్టాలేషన్ చేయడం కోసం అర్హత కలిగిన ఏజెన్సీలను ఓపెన్ టెండర్లకు ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 10వ తేదీ నుంచి 13వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా టెండర్లను చందుర్తి మండల కేంద్రంలోని విద్యా వనం కేంద్రంలో అందజేయాలని అన్నారు.

## ఉచిత కరెంటుపై ఇంటింటికి సర్వే

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్న 6 గ్యారంటీలలో ఒకటైన గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంటు సంబంధించి 35వ వార్డు లోని బ్రాహ్మణ వాడలో ఇంటింటికి వెళ్లి సర్వీస్ నంబర్‌కు ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తు నంబర్‌తో అనుసంధానం చేసే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ రఘు ఎలక్ట్రిసిటీ అధికారులు రాంజీ ప్రకాష్,వారిసిబ్బంది పాల్గొన్నారు.



## వరి పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని వరి పంటలను మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ గురువారం పరిశీలించారు. ఈ పరిశీలన వరిలో కాండం తొలుచు పురుగు, జింక్ లోపంను గుర్తించారు. కాండ తొలుపు పురుగు నారుమడి దశలో ఆకు చివర్లో గుడ్లు పెట్టడం జరుగుతుందని, గుడ్ల నుంచి లార్వాలు బయటకు వచ్చి, కాండం కింద రంధ్రం చేయడం, వల్ల మొగి చనిపోతుందని తెలిపారు. కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ ఒక లీటర్‌కు రెండు గ్రామాలు, క్లోరాంట్రానిలిప్రోప్ ఒక ఎకరానికి 80 ఎంఎల్, ఐసోసైక్లోసీరమ్ ఒక ఎకరాకు 120 ఎంఎల్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే జింక్ లోప నివారణకు చేయాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో రైతులు సంపత్ రావు తదితరులున్నారు.

## విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు



పెద్దపల్లి, ప్రభాతవార్త.

స్టూడెంట్స్ ఫర్ సేవ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కో యువర్ బ్లడ్ కార్యక్రమంను స్థానిక గాయత్రి డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రక్త పరీక్షలు చేస్తూ, విద్యార్థులకు వారి రక్తపు గ్రూప్‌ను తెలియజేశారు. స్టూడెంట్ ఫర్ సేవ జిల్లా కన్వీనర్ సందనవేని ఓమేష్ మాట్లాడుతూ సమాజంలో చాలా మందికి అత్యవసరమైన సందర్భాలలో చాలా మందికి అత్యవసరమైన సందర్భాలలో ఎవరికైనా రక్తదానం చేయాలంటే వాళ్ల యొక్క బ్లడ్ గ్రూప్ తెలియక చాలా వరకు అందరూ రక్తదానం చేయలేక ఆగిపోతున్నారని, దీని కారణంగా రక్తం అతవ్యసరమైన సందర్భంలో రక్తం అందుబాటులో లేనందు వలన ప్రాణాలను కొల్పోతున్నారని తెలిపారు. కార్యక్రమం వలన ప్రతీ ఒక్కరికి య్యొ బ్లడ్ గ్రూప్‌ను తెలియజేయడం, దీని వలన ఎవ్వరూ కూడా గ్రూప్ తెలియక రక్తదానం చేయకుండా ఉండరని, అత్యవసరమైన సమయాలలో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుతారని అన్నారు. కార్యక్రమంలో స్టూడెంట్స్ ఫర్ సేవ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ సందనవేణి ఓమేష్, రసూరి ప్రవీణ్, బండి రాజశేఖర్, సాయితేజ, అజయ్, అరవింద్, రాకేష్, విష్ణు తదితరులున్నారు.

## ఫిషర్‌మెన్ జిల్లా కార్యదర్శిగా ప్రశాంత్



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.


తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన చెన్నమనేని ప్రశాంత్ జిల్లా ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. ఈ మేరకు నియామకపు పత్రాన్ని జిల్లా అధ్యక్షులు సిరికొండ రవీందర్, మండల అధ్యక్షులు టోని ఆధ్వర్యంలో ప్రశాంత్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రశాంత్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల నర్సింగం, గుగ్గిళ్ల శ్రీకాంత్, సుద్దాల శ్రీనివాస్, సామల గణేష్, మునిగెల రాజు, పొన్నాల పరుశ రాం, గుగ్గిళ్ల భరత్ గౌడ్, బండి పరుశరాం, శ్రీనివాస్, దేవేందర్ తదితరులున్నారు.

## ఇసుక కొరతను తీర్చండి-విప్‌కు విన్నపం

చందుర్తి, ప్రభాతవార్త.

గృహ అవసరాలకు ఇసుక కొరతను తీర్చాలని చందుర్తి మండల నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు విజ్ఞప్తి చేశారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన నాయకులు రాజు, భాస్కర్ తదితరులు ఆది శ్రీనివాస్‌కు విజ్ఞప్తి చేసిన వారిలో ఉన్నారు. ఇసుక కొరతతో చందుర్తి మండల కేంద్రంలో గృహ నిర్మాణాలు నిలిచిపోయాయని, కోనరావుపేట మండలం మూల వాగు నుంచి ఇసుకకు అనుమతి ఇవ్వాలని ఆది శ్రీనివాస్‌కు విజ్ఞప్తి చేయగా, వెంటనే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆది శ్రీనివాస్ ఆదేశించారు.

## లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువు



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఇల్లందు క్లబ్‌లో క్లబ్ అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ అధ్యక్షతన బొమ్మల కొలువు అత్యంత వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా సింగరేణి సిఅండ్ఎండి సతీమణి శారద బలారం, విశిష్ట అతిథిగా డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా సతీమణి కల్యాణి శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజల్వన చేసి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ సభ్యులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్స్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 1, 2, 3 ఏరియాల జిఎంల సతీమణులు మాలతి సూర్యనారాయణ, అలవేణి సుధాకర్, విజయం వెంకటేశ్వర్లు, ప్రియదర్శిని కెవిరావు, పద్మ వెంకటేశ్వర్లు, లలిత గుప్తా, లేడీస్ క్లబ్ సభ్యులు చిలక లక్ష్మి, కవిత, రమ తార, హేమలత, శ్రీవాణి, కల్యాణి, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పదవీ కాలం ముగిసిన సర్పంచ్‌లకు ఘన సన్మానం



ముత్తారం, ప్రభాతవార్త.

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఎంపిపి జక్కుల ముత్తయ్య అన్నారు. ఇటీవల సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి జక్కుల ముత్తయ య్య ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లకు అధికారులతో కలిసి ఘన సన్మానం చేశారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, కేశనపల్లి సర్పంచ్ నూనె కుమార్, సర్పంచ్‌లు తూటి రజిత రఫీ, సిరికొండ బక్కారావు, తుంగాని సమ్మయ్య యాదవ్, గాదం స్రవంతి శ్రీనివాస్, వేల్పూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్, ఎర్రం శారద సదానందం, ఉప్పు సుగుణ శ్రీనివాస్, పర్శ లక్ష్మి శ్రీనివాస్, మేడగోని సతీష్‌లకు ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి.రాజేశ్వరీ, డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్ కుమార్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపిఓ బైరి వేణు మాదవ్, ఎఓ శ్రీకాంత్, ఎపిఎం పద్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఎంపిటిసిలు అల్లం తిరుపతి, బియ్యాని శ్యామల సదానందం, రామగల్ల పోచమ్మ మధూకర్, కిషన్ రెడ్డి, అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణా రెడ్డిలపై 9 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణానికి ప్రతిపాదించారు. గురువారం పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మాణ నోటీసులను సహకార సంఘం సబ్ రిజిస్టర్ రాంమోహన్‌కు డైరెక్టర్లు సమర్పించారు. 13 మంది డైరెక్టర్లకు గాను 9 మంది డైరెక్టర్లు అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ సంతకాలు చేసి, తీర్మాణానాన్ని అందజేశారు. సింగల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం ప్రకటించిన వారిలో డైరెక్టర్లు అల్లాడి యాదగిరి రావు, గుజ్జ గోపాల్ రావు, ఏలువాక కొమురయ్య, కొంకటి మల్లన్న, మద్దెల వెంకట లక్ష్మి, నాయిని పార్వతమ్మ, సముద్రాల వాణి, ముదుసు ఓదెలు, అల్లం గోవర్ధన్ ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పూదరి సర్వేష్, మాజీ జడ్పిటిసిలు చొప్పరి సదానందం, నాగినేని జగన్మోహన్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ నాయకులు గుజ్జ లింగారావు, రామగిరి మహేందర్, వెల్మరెడ్డి సంజీవ రెడ్డి, నల్లాల శ్రీను, గాదం శ్రీనివాస్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల సిస్టం మారాలి



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని, డిపెండెంట్ ఉద్యోగాల సిస్టం మారాల్సిన అవసరం ఉందని ఎఐటియుసి కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి వైవి రావు అన్నారు. గురువారం యైటింక్లయిన్‌కాలనీలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, రైతులు, విద్యార్థులకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ రంగ సంస్థలు బ్రతికే పరిస్థితి లేదని న్నారు. ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. యూనియన్ హక్కులను నాయకులు రాజకీయంగా వాడుకుంటున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సింగరేణి ఉద్యోగ నియామక పత్రాల పంపిణీని రాజకీయంగా వాడుకుందని ఎద్దేవ చేశారు. గతంలో ఉన్న మాదిరిగా సింగరేణిలో రిక్రూట్‌మెంట్ పెరగాల్సిన అవసరం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కె.రాజారత్నం, ఆర్జీ 2 బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, జూపాక రాంచందర్, ఆర్జీ 3 బ్రాంచి కార్యదర్శి ఎంఆర్‌సి రెడ్డి, నాయకులు అన్నారావు, డిటి రావు, రమేష్, సంపత్, మల్లేష్, సార శ్రీనివాస్, అనిల్ కుమార్, సంపత్ రెడ్డి తదితరులున్నారు.

## 16న జరిగే సమ్మెను విజయవంతం చేద్దాం



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 16న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేసి, ప్రధాని నరేంద్ర మోడీ మెడలు వంచుదామని ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ సమావేశం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో కొనసాగుతున్న ప్రభుత్వం పెట్టుబడిదారులకు వంత పాడుతోందని అన్నారు. పేదల, బడుగు, బలహీన వర్గాలైన కార్మిక వర్గం నడ్డి విరస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా వివిధ ఏరియాల నుంచి రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరయ్యారు. పలు భవిష్యత్ ఉద్యమాల ప్రణాళికలు రూపొందించుకొని నిర్ణయాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, గౌనీ నాగేశ్వర్ రావు, సావిగామ మల్లేష్, ఎండి.జాఫర్, పోతుల కిష్టయ్య, ఎం.కొమురయ్య, పి.మొండయ్య, ఐ.సాంబయ్య, ఎ.చంద్రయ్య, రవి కుమార్, రాజన్న తదితరులున్నారు.

## డివైసిఎల్‌సికి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎంఎఎస్‌ఎ, ఐఎఫ్‌టియు జాతీమయ కమిటీ పిలుపు మేరకు పరిశ్రమల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, నెలకు 26వేల కనీస వేతనం అమలు చేయాలని, మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ హైదరాబాద్‌లో జరిగిన ప్రదర్శన, సభ అనంతరం డివైసిఎల్‌సి శ్రీనివాసులకు గురువారం నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర రావు, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎ.కృష్ణ, ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జె.సీతారామయ్య, జి.అనురాధ, కె.విశ్వనాథ్, సహాయ కార్యదర్శులు ఎండి.రాసుద్దీన్, ఎస్.శ్రీధర్, పి.శివబాబు, కోశాధికారి పి.వరదయ్య, నాయకులు ఎల్.విశ్వనాథం, సాయిలు, మేకల రామన్న, ఎస్.ప్రసాద్ తదితరులున్నారు.

# డివిజన్ల వారీగా కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు

**ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటా**
**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం నిత్యం శ్రమిస్తానని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 26వ డివిజన్లో గురువారం జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు చేసినా నా అనుకున్న వారే వెన్నుపోటు పొడిచినా మీ కోసం కొట్లాడానికి తాను సిద్ధంగా ఉన్నానని, ఎవరూ అధైర్య పడవద్దని తన కార్యకర్తలకు ఏ



చిన్న హాని జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. తాను తన కార్యకర్తలను కాపాడు కోవడానికి తన తుదిశ్వాస వరకు బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓటమి పాలైనప్పటికీ తనను నమ్ముకున్న వారితో పాటు పార్టీ నాయకులను, కార్య కర్తలను కంటికి రెప్పలా గత అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓటమి పాలైనప్పటికి తనను నమ్ము కున్న వారితో పాటు పార్టీ నాయ కులను, కార్య కర్తలను కాపాడుకునే ప్రయ త్నంలో భాగంగా తన కాలుకి గాయమై నప్పటికి లెక్కచే యకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా డివిజన్ల వారీగా కార్యకర్తలతో మమేకమై వారికి నేను న్నానని భరోసానిచ్చే విధంగా ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ సిఎం కేసిఆర్, మాజీ మంత్రి కేటిఆర్ ఆదేశాను సారమే పని చేస్తానని, తనను నమ్ముకున్న వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో డివిజన్ ఇంఛార్జి కూచన క్రాంతి, పులిసురేష్, దుర్గేశ్వర స్వామి, దేవస్థాన చైర్మన్ ఎలకంటి సతీష్ కుమార్, కూచన రమేష్, రాజేందర్ కుమార్, ముఖ్య నాయకులు, యూత్ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఎన్‌డిఏ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక,రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగా ప్రమాదంలో పడిందని,దేశాన్ని రక్షించుకోవడం కోసమే ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్ జరుగుతుందని,ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని అఖిల పక్ష రాజకీయ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా సదస్సు తీర్మానం చేసింది. హనుమకొండలోని రాంనగర్ సుందరయ్య భవన్‌లో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షతన జిల్లా సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం కన్వీనర్ బోట్ల చక్రపాణి, ఎంసిపిఐ జిల్లా నాయకులు హంసారెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బాలరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఐఎన్టియు జిల్లా అధ్యక్షులు కూర వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య, బీకేయంయు జిల్లా క్యాదర్శి కర్రె లక్ష్మణ్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు ఎం శ్యాంసుందర్, ఏఐటియుసి



డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మద్దెల ఎల్లేష్, ఏఐసిటియు జిల్లా కన్వీనర్ ఎమ్మెస్‌రావు సమ్మె ప్రాధాన్యతను వివరిస్తూ సంపద సృష్టికర్తలుగా ఉన్న కార్మికులు, రైతులు కలిసి చేస్తున్న సమ్మెగా ఈ సమ్మె ఉంటుందని,గ్రామీణ భారత్ బంద్ పేరుతో సంయుక్త కిసాన్ మోర్చ నాయకత్వంలో జరుగుతుందని,కేంద్ర కార్మిక సంఘాల నాయకత్వంలో పారిశ్రామిక బంద్,సమ్మెను కార్మిక వర్గం చేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక రైతు నాయకులు గాదె ప్రభాకర్ రెడ్డి, సావిత్రి దొడ్డిపాటి సారయ్య, బొల్లారపు సంపత్, రాజేష్, యాకయ్య, కె.రవీందర్, ఒరుగంటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో టెక్నికల్ హబ్ సెంటర్ ఏర్పాటు హర్షణీయం

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లాలో సుమారు రూ.200 కోట్లతో టెక్నికల్ హబ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖను హైదరాబాద్‌లోని వారి నివాసంలో వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరామ్ రాజేష్, బత్తుల నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ నగర పురోగాభివృద్ధికి రాష్ట్ర పర్యావరణ, అటవీ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాక వరంగల్ నగర అభివృద్ధికి అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లాలో టెక్నికల్ హబ్ సెంటర్ ఏర్పాటుకు మంత్రి కొండా సురేఖ చేసిన ప్రయత్నాలు ఇటీవల ఫలించాయి. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 20 టెక్నికల్ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు కేంద్రం నిర్ణ యించగా, అందులో ఒక టెక్నికల్ సెంటర్ (హబ్) వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయి పేటలో ఏర్పాటు కానుం దనే వార్త ప్రజలకు ఎంతో తీపి కబురు అందించింది. సుదీర్ఘ రాజ కీయ అను భవంతో మంత్రి సురేఖ పట్టుదలతో చేసిన ప్రయత్నంలో భాగంగా వరంగల్‌లో టెక్నికల్ సెంటర్‌ను ఏర్పాటు హర్షణీయమని అన్నారు.



# ప్రత్యేకపారిశుధ్య కార్యక్రమం - ప్రజాపాలన సర్వేలను తనిఖీచేసిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేకపారిశుధ్య కార్యక్రమం, ప్రజాపాలన దరఖాస్తుల వివరాల సేకరణ సర్వేలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా జనగామ మండలం, పెంబర్తి గ్రామం, జనగామ పట్టణంలోని 3వ వార్డు, లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామాలను వారు సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మీ పథకం గ్యాస్‌కోసం తప్పుగా నమోదు చేసిన దరఖాస్తు చేసుకున్న వారివివరాలను క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి గ్యాస్ డెలివరీ రిసిప్ట్‌లో ఉన్న కన్స్యూమర్ పూర్తి వివరాలను సేకరించి స్పష్టమైన సమాచారం ప్రజాపాలన ప్రత్యేక యాప్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈనెల 7నుంచి 14వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య వారోత్స వాల కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది ఆ కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అనంతరం ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విస్తరణ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజాపాలన యాప్‌లో నమోదుకు తీసుకోవాల్సి న చర్యలపై సూచనలు జారీచేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, జనగామ ఆర్డీవో మురళీకృష్ణ, డీసీఎస్ఓ రోజారాణి, స్థానిక తహసీల్దార్లు ఉన్నారు.



# వరంగల్ ఏసిపిని కలిసిన ఇన్స్‌పెక్టర్లు

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*





వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని మట్టెవాడ పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్ఓగా టి.గోపి అలాగే మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్, ఎస్‌హెచ్ ఓగా పి.మల్లయ్య బదిలీల నేపథ్యంలో గురు వారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మొదటగా వరంగల్ ఏసిపి బోనాల కిషన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. అనంతరం ఏసిపి బోనాల కిషన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# చలోగావ్ అభియాన్ ప్రవాసి కార్యకర్తల వర్కుషాపు

**పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*



గావ్‌ఛలో అభియాన్ (పల్లెకి పోదాం పదండి) కార్యక్రమంలో భాగంగా గురువారం వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ దేశాయిపేట్ రోడ్డులో గల బిజెపి స్థానిక కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేశారు. గావ్‌ఛలో అభియాన్ ఇంఛార్జి వన్నాల వెంకట రమణ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శక్తి వందన్ బిజెపి రాష్ట్ర అధికారి ప్రతినిధి టి.కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ నిరుపేద, మధ్య తరగతి ప్రజల కోసం చేపట్టిన చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో, బూత్‌స్థాయిలో మండల, డివిజన్, బూత్ అధ్యక్షులతో కలిసి ప్రజలకు తెలియజేయాలని వచ్చే పార్లమెంట్, ఎంఎల్‌సిలో బిజెపి గెలిచే విధంగా కార్యకర్తలు పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, డివిజన్ అధ్యక్షులు మరియు పలు మోర్చా అధ్యక్షులు, నాయకులు, ఛలోగావ్ అభియాన్ ప్రవాసి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను
# మాజీ ఎమ్మెల్యే పరామర్శ



*ఇనుగుర్తి,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

మండల ంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న సహా దరుడు, కాలేరు నేతాజీ కూతురు మృతి చెందగా విష యం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ గురువారం మృతుల స్వగృహాలకు వెళ్ళి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ళర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నీలం దుర్గేష్,కాట భాస్కర్,రాకేష్‌రెడ్డి, రాయిలి ఉప్పలయ్య,నామాల మహేష్, రాము, అనీల్,గంగాధర్,బాల కృష్ణ,రమేష్, లక్ష్మీనర్సు, భాస్కర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యంతో డిపెండెంట్‌లకు అపాయింట్మెంట్ ఆర్డర్‌లు ఇచ్చే విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం

– గుర్తింపు సంఘం ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో నూతనంగా అపాయింట్మెంట్ అయ్యే డిపెండెంట్‌లకు యాజమాన్యం రాజకీయ జ్యోంతో హైదరాబాద్‌లో ఆర్డర్‌లు ఇవ్వడానికి గుర్తింపు సంఘం ఎఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ పేర్కొన్నారు. గురువారం గోదావరి ఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ఆర్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో మెడికల్ అన్‌పిట్ గానీ లేదా సర్వీస్‌లో వివిధ కారణాల వల్ల మరణించిన కార్మికుల వారసులకు డిపెం డెంట్ స్కీం కింద గత కొన్ని దశాబ్దాలుగా యాజమాన్యం అపాయింట్మెంట్ ఆర్డర్‌లు ఏరియా జిఎం కార్యాలయాల్లో ఇచ్చే వారని, దానిని గత గుర్తింపు సంఘం టిబిజికెఎస్ యూనియన్ కూడా రాజకీయ జోక్యాన్ని ప్రవేశ పెట్టి ఆర్డర్‌లు ఏరియాల వారిగా ఇవ్వడం మొదలైందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం సింగరేణిలో విపరీత రాజకీయ జోక్యం వల్లనే కంపెనీ ఆర్థికంగా దివాళా తీసిందని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని, సంస్థకు నిర్వహణ విషయంలో స్వేచ్ఛ ఇవ్వాలని, ఆర్థికంగా నష్టం చేసే విధానాన్ని మానుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా పదవీ విరమణ చేసిన కార్మికులకు నెలలు గడిచిన



యాజమాన్యం వారికి రావాల్సిన టెర్మినల్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, ఇప్పటికైనా వారికి వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సింగరేణిలో సర్ఫేస్‌లో విధులు నిర్వహించేందుకు యాజమాన్యం జనరల్ మజ్దూర్‌లకు, ఎలక్ట్రిషియన్‌లకు, ఫిట్టర్‌లకు సెలెక్ట్ చేసి లిస్ట్ వేశారని, కానీ జనరల మజ్దూర్‌లకు కౌన్సెలింగ్ ద్వారా సర్ఫేస్‌లో పోస్టింగ్ ఆర్డర్‌లు ఇచ్చారని, కానీ ఎలక్ట్రిషియన్‌లకు, ఫిట్టర్‌లకు సర్ఫేస్‌లో ఇవ్వలేదని, వారికి కూడా కౌన్సెలింగ్ నిర్వహించి, పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయ కులు రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్ రెడ్డి, సిర్ర మల్లికార్జున్, ఎం.ఎ.గౌస్, తాని రాజబాబు, బండారి శ్రీనివాస్, సదా మల్లేష్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులున్నారు.

## కాన్షిరాంకు భారత రత్న ఇవ్వాలి

– మార్చి 4న భీమ్ జ్యోతి ర్యాలీ

– పోస్టర్లు ఆవిష్కరించిన కాన్షిరాం సోదరి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అట్టడుగు జాతులను ఏకం చేసి బహుజన రాజ్యాధికారం వైపు నడిపించిన మాన్యవార్ కాన్షిరాంకు భారత రత్న అత్యున్నత పురస్కారం ఇవ్వాలని మాదిగ శక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్ సన్నీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి 4న పెద్దపల్లిలో మాదిగ శక్తి భీం జ్యోతి ర్యాలీ నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ర్యాలీ పోస్టర్లను పంజాబ్ రాష్ట్రం బుంగా సాహిబ్ గ్రామంలో కాన్షిరాం సోదరీ స్వరన్ కౌర్ చేతుల మీదుగా బుధ వారం విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వరన్‌కు నూతన వస్త్రాలు అందించి, సత్కరించారు. అనంతరం సన్నీ మాట్లాడుతూ మాదిగలను కేవలం ఓటు బ్యాంక్ గానే వాడుకోకుండా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో



అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణలో రెండు పార్లమెంట్ స్థానాలను కేటాయించా లని డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా కన్వీనర్ కల్లెపల్లి రవి, కో కన్వీనర్ ఈదునూరి ప్రేమ్ కుమార్, స్వరన్ కుటుంబ సభ్యులున్నారు.

## ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

– పశు వైద్యాధికారి సంతోష్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండల యాదవ సంఘంలో ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం ఎన్నికలపై మండలంలోని ఆయా గ్రామాల సొసైటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులతో వెటర్నరీ డాక్టర్ సంతోష్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ సంతోష్ సొసైటీ రికార్డులను తనిఖీ చేసి మాట్లాడారు. త్వరలో జరుగబోయే సొసైటీ ఎన్నికల కోసం గొల్ల, కురుమలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దీని కోసం గ్రామ సొసైటీ సంఘాల ఎన్నికలను, ఓటర్ లిస్ట్, ప్రణాళికను రూపొందించుకోవాలని, సొసైటీ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు గోగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, గౌరవ అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ్, మండల యాదవ సంఘం సొసైటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే సంబురాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని ఆర్య వైశ్య భవనంలో గురువారం గాయత్రి జూనియర్ కళాశాలలో ద్వితీయయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్ సురేష్, వెంకట్ జ్యోతి ప్రజల్వన చేశారు. విద్యార్థులను ఉద్దేశించి గాయత్రి విద్యా సంస్థ చైర్మన్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా దశలో మీరు మంచి విజయం సాధించినట్లయితే ఉన్నతమైన విద్యకై అర్హత పొంది మంచి ఉద్యోగ స్థాయిలో నిచిలి మీ కళాశాలకు, అధ్యాపకులకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని చెప్పారు. అంతేగాక మార్చిలో జరిగే ఎగ్జామ్స్‌కు అందరూ బాగాచదివి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. తరువాత విద్యార్థినీ, విద్యార్థులు రంగు రంగుల డ్రెస్సులతో ఆట పాటలతో పలువురిని ఆనందపరిచేలా సాంస్కృతిక కార్యక్రమాలతో ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకుంటూ డ్యాన్సులతో ఆనందంతో ఉత్సాహ పరిచారు. కళాశాలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## అయోధ్య దర్శనానికి తరలిన బిజెపి శ్రేణులు

– జెండా ఊపి సాగనంపిన జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త.



అయోధ్యలో నిర్మితమైన దివ్య భవ్య రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ట అనంతరం శ్రీ బాల రాముని దర్శనానికి బిజెపి పార్టీ చొరవతో పార్లమెంట్ నియోజక వర్గం వారిగా ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయడంతో వేములవాడ నియోజక వర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు అయోధ్య రామయ్య దర్శనానికి బస్సులో గురువారం రైల్వే స్టేషన్ బయలు దేరే ముందు జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ కుమార్ అన్నారు. రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు రోడ్డు భద్రతపై ట్రాఫిక్ ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. అతి వేగంగా డ్రైవింగ్ చేయొద్దని, రాంగ్ రూట్‌లో ప్రయాణించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ సిఐ శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా నియామకమైన మందాటి శ్రీనివాస్ గురువారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. బాధ్యతగా ప్రవర్తిస్తూ ప్రజల్లో మన్ననలు పొందాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం చేకూర్చే విధంగా



విధులు నిర్వర్తించాలని రూరల్ సిఐకి ఎమ్మెల్యే సూచించారు.

# ఫిబ్రవరి 1న జరగబోయే సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద ఫిబ్రవరి 16న జరిగే కార్మికుల సమ్మె,గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతిఘటనగా ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంధు నిర్వహించాలని దేశంలోని కార్మిక,రైతు,వ్యవసాయ కూలీ సంఘాలు నిర్ణయించాయని అన్నారు. కనీస వేతనం నెలకు 26000 రూపాయలు చెల్లించాలని,కార్మికులను యజ మానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను రద్దుచేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేయకూడదని,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పే తప్పుడు



విధానాలను మానుకోవాలని, వ్యవసాయ కూలీలకు వందరోజుల పనిని 200 రోజులకు పెంచాలని, రోజు కూలి 600 రూపాయలుగా నిర్ణయించాలని, పెరుగుతున్న గ్యాస్, పెట్రోల్, నిత్యవసర సరుకులు ధరలను నియంత్రించాలని, కేంద్ర ప్రభుత్వ శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న 14 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, తదితర 23 డిమాండ్లతో ఈ సమ్మె నిర్వహించడం జరుగుతుందని,ఈ దేశభక్తి యుతమైన సమ్మెలో జిల్లాలోని కార్మికులు,రైతులు,వ్యవసాయ కూలీలు, ప్రజానీకం అందరు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కారన్మికులకు రెండు, మూడు నెలలుగా వేత నాలు పెండింగ్లో ఉన్నాయని, గత సంతవ్సరంలో జరిగిన సమ్మె కాల వేతనం కూడా ఇప్పటివరకు చెల్లించలేదని అన్నారు. పెండింగ్ లో ఉన్నాయని,గత సంవత్సరం లో జరిగిన సమ్మె కాల వేతనం కూడా ఇప్పటివరకు చెల్లించలేదని అన్నారు. పెండింగ్ వేతనాలు, సమ్మెకాల వేతనం చెల్లించే విధంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బి.సంపత్, రెడ్డి మల్ల నగేష్, ప్రశాంత్, ఎం.రాజయ్య, లచ్చయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిపిసిసి కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ నాయకులు పెర్క శ్యాం తెలిపారు. పెద్దపల్లి వైట్ హౌస్లో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాం మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశారని అభినందించారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. ఆటో డ్రైవర్లకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పెర్క శ్యాంకు ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు మద్దతు తెలిపారు. శ్యాంను డ్రైవర్లు సన్మానించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,ఐటి పరిశ్రమశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుకి, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ల చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ సందర్భంగా మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలలో కాంగ్రెస్ పార్టీ గెలవగానే రెండు హామీలు నెరవేర్చడం జరిగిందని, ఇప్పుడు గృహలక్ష్మీ పథకం కింద 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల కరెంటు కాల్చుకునే ప్రతి నిరుపేదలకు ఉచితంగా విద్యుత్ కార్యక్రమం ఈ నెల నుండి అమలులోకి వస్తున్న సందర్భంగా మా నాయకులకు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరి అంజయ్య, మాజీ కోప్షన్ సభ్యులు ఎండి



గౌస్‌పాషా, కొంకటి భూషణం,ముమ్మాడి రవి,దాడి కుమార్,అమరగాని సాయిగౌడ్,నెరువట్ల రమేష్,ఇరుగురాల ప్రభాకర్,నెరువట్ల దుర్గయ్య,చీకట్ల అంజయ్య, రాజేశం,తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ స్వయంబు వెంకటేశ్వర స్వామి



ఆలయం వద్ద ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి గురువారం ప్రారంభించారు. అడిగిన వెంటనే హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేయించిన కాంగ్రెస్ మండల అధ్యక్షునికి ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు రంజిత్ నరేష్, ఎదునూరి భానుచందర్, పట్టణ ఉపాధ్యక్షులు ఎద్దండి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి తదితరులున్నారు.

## ఈ నెల 11న వరంగల్‌లో వధూవరుల వేదిక

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి వధూవరుల పరిచయ వేదికలో భాగంగా ఈ నెల 11న 8వ వార్షిక రాష్ట్ర స్థాయి పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమంను వరంగల్‌లోని పోచమ్మ మైదాన్ దగ్గరి రత్న హోటల్ ఎదురుగా ఉన్న సిఅండ్‌డి అసోసియేషన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యోగుల పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొలిపాక సారయ్య, వరికిపండ్ల కోటేశంలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వివాహ పరిచయ వేదికకు హాజరయ్యే అబ్బాయిలు, అమ్మాయిలు వారి ఫోటోలతోపాటు బయోడేటాను తీసుకొని వెయ్యి నూట పదహారు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

## కుక్కల దాడిలో గొర్రెలు, కోళ్లు మృతి చెందడం బాధాకరం

**- మాజీ జడ్పీటిసి కోడి అంతయ్య - బాధితుడు తిరుపతికి 5వేల రూపాయల సాయం అందజేత**



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గురువారం ఉదయం 10గంటలకు పరకపల్లి తిరుపతికి చెందిన మేకల షెడ్‌పై వీధి కుక్కలు దాడి చేయగా, 6 గొర్రెలు, 20 కోళ్లు మృతి చెందాయి. దాడి జరిగిన విషయాన్ని తెలుసుకున్న మాజీ జడ్పీటిసి కోడి అంతయ్య బాధిత తిరు పతి కుటుంబాన్ని పరామర్శించి, 5వేల రూపాయల తక్షణ సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా అంతయ్య మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కెటిఆర్ దృష్టికి దాడి ఘటన విషయాన్ని తీసుకెళ్లి బాధిత కుటుంబానికి సహాయం అందేలా చొరవ తీసుకుంటామని అన్నారు. అధైర్య పడవద్దని, గ్రామం తరుపున అండగా ఉంటామని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు.

## బాల్యమిత్ర ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**



ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన బత్తుల రాజు అప్పుల బాధతో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ పరిస్థితి తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట పూర్వపు 1994-95 ఎస్ఎస్‌సి విద్యార్థులు బాల్యమిత్ర ఫౌండేషన్ తరుపున 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం మృతుని భార్యకు అందించారు. ముందుగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు చందుపట్ల లక్ష్మారెడ్డి, రావుల ఎల్లారెడ్డి, నేవురి రామేశ్వర్ రెడ్డి, కుంబాల తిరుపతి, బండి సత్యనారాయణ, సొల్ల క్రాంతి కుమార్, ప్యారం రాంబాబు, బాద నరేష్ పాల్గొన్నారు.

## ప్రతిమ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

కరీంనగర్ నగునూరు ప్రతిమ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ప్రతిమ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ నాగుల మల్యాల శివ అన్నారు. గురువారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు, యువకులకు ప్రతిమ ఆసుపత్రి సేవలు, నిరుద్యోగులకు ఉచిత ఉపాధి శిక్షణ, హెల్త్ ప్యాకేజీలపై వివరించారు. ప్రతి శుక్రవారం ఉచిత బస్ సర్వీస్‌ను అందిస్తున్నట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలసాని లెనిన్, సతీష్, పవన్‌తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

రామడుగు ప్రభాతవార్త:
చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఇటీవల జరిగిన ఓ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసి చెప్పు చూపించడం పట్ల మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం బాల్కసుమన్ ప కఠిన చర్యలు తీసుకోవాలంటూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ చొప్పదండి అసెంబ్లీ ఉపాధ్యక్షులు మామిడి దిలీప్‌కుమార్, యువజన కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెరామ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ చొప్పదండి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ చొప్పదండి అసెంబ్లీ నాయకులు అనుపురం పర్శరాం గౌడ్, మేకల స్వామి, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జవ్వాజిఅజయ్, రంగు శ్రీనివాస్ గౌడ్, పుసాల



వేణు,వినయ్ గౌడ్, దూట సంతోష్, మెలుగురి శ్రీనివాస్, గణేష్, కొల్లూరిశ్రీనివాస్, ఆడవెల్లు కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ప్రీమియం లీగ్-4 క్రికెట్ టోర్నీ ప్రారంభం

రామడుగు ప్రభాతవార్త:
మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగే అంబేద్కర్ ప్రీమియం లీగ్ -4 క్రికెట్ టోర్నమెంట్‌నుగ్రామ మాజీ సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకట్రామారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై టోర్నీని ప్రారంభించారు. మ్యాచ్‌లకు సరిపడే గ్రేస్‌బాల్స్ స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా సత్యప్రసన్న రెడ్డి మాట్లాడుతూ క్రీడల వలన స్నేహభావం పెరగడంతో పాటు శరీర దారుఢ్యం పెంపొందించుకోవడమే కాక మానసిక ఉల్లాసం ఉత్సాహం యువతలో కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల కవిత రాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రేణికుంట అశోక్, సీనియర్ ప్లేయర్స్ దాసరి మల్లయ్య, దాసరి అనిల్, ఉపాధ్యాక్షులు రవి,



కాసారపు పరుశురాం గౌడ్, వేల్పుల హరికృష్ణ, గ్రామ ప్రజలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో శ్రీవర్షిణి ప్రతిభ

గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త
రాష్ట్రస్థాయి సైన్స్ అండ్ టెక్నాలజీ ఎగ్జిబిషన్ పోటీల్లో గూడూరు అరవింద విద్యాలయం విద్యార్థిని కన్న శ్రీవర్షిణి తన ప్రతిభను ప్రదర్శించి తృతీయ బహుమతి సాధించింది. అరవింద విద్యాలయంలో 7వ తరగతి చదువు తున్న శ్రీవర్షిణి ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన పోటీల్లో జిల్లా స్థాయిలో పాల్గొని తన ఎగ్జిబిట్ ద్వారా ప్రథమ బహుమతి సాధించిందని కరస్పాండెంట్ పింగిళి శ్రీనివాస్ తెలిపారు. ఆ తర్వాత రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా పాల్గొన్న శ్రీవర్షిణి ప్రదర్శించిన 'డ్రైవర్స్ యాంటీ స్లీప్ అలారం' అనే ఎగ్జిబిట్‌కు రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్‌లో తన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో బహుమతి సాధించిన శ్రీవర్షిణిని, ఆమెకు గైడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయుడు కన్న వెంకటేశ్వర్లును కరస్పాండెంట్ పింగిళి శ్రీనివాస్ అభినందించారు.

# ఆదివాసీ సమ్మేళనం జయప్రదం చేయాలి

గంగారం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త
ఈనెల 13న మేడారం సమ్మక్క, సారాలమ్మ దేవతల గుడి ప్రాంగణంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో జరిగే ఆదివాసీ తెగల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర్క యాదగిరి కోరారు. గంగారం మండల కేంద్రంలో గురువారం జరిగిన తుడుందెబ్బ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐరవయ్యేళ్లుగా మేడారం కేంద్రంగా ఈ సమ్మేళనం నిర్వహించడం జరుగుతున్నదని, రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీలు ఈ సమ్మేళనానికి తరలివస్తారని అన్నారు. ఇదే క్రమంలో ఈ సంవత్సరం కూడా వనదేవతల జాతరకు ముందు ఈనెల 13న ఆదివాసీ తెగల సమ్మేళనం నిర్వహిస్తున్నందున రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఆదివాసీలు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమ్మేళనంలో మంత్రి సీతక్క, చత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడ జిల్లా జడ్జి శైలేష్‌కుమార్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఎంపిలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో కల్తి రమేష్, పొదుగు సురేష్, పుల్సం సురేష్, ఈసాల సారయ్య పాల్గొన్నారు.



# ఆదివాసీ జెఎసి ఆధ్వర్యంలో ఛలో గాంధీభవన్



ఆధ్వర్యంలో ఈనెల 12న ఛలో గాంధీభవన్ కార్యక్రమం చేపడుతున్నట్లు జెఎసి ఛైర్మన్ దాట్ల నాగేశ్వర్‌రావు, కన్వీనర్ ఈసం సుధాకర్‌లు తెలిపారు. గూడూరులో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలను ఆదివాసీలకే కేటాయించి సామాజిక న్యాయం పాటించాలన్న డిమాండ్‌తో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఎన్నికల్లో ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాల్లో ఆదివాసీలకు అన్యాయం జరుగుతున్నదని ఆరోపించారు. ఈమేరకు ఈనెల 12 గాంధీభవన్‌కు తరలివెళ్లి తమ ప్రతిపాదనలను అధిష్టానం ముందు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు, కల్తి వీరస్వామి, బొల్లి సారయ్య, ముఖర్జీ, మంగయ్య, కిరణ్‌కుమార్, వీరస్వామి పాల్గొన్నారు.

# ఆస్ట్రోనాట్ మిషన్‌కి ఎంపికైన మోహన్‌సాయికి అభినందనలు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త
హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మోహనసాయి మార్చి నెలలో పోలెండ్ దేశంలో లూనారెస్ రేసెర్చ్ స్టేషన్‌కి 25 రోజుల శిక్షణకుగాను లునారేస్ అనలాగ్ ఆస్ట్రోనాట్ మిషన్‌కి రెండవసారి ఎంపిక కావడంతో హుజూర్‌నగర్ మున్సిపాల్టీ 3వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి గురువారం మోహన్‌సాయి, ఆయన తండ్రి ఆకుల శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన మోహన్‌సాయి పట్టుదలతో తను అనుకున్న లక్ష్యాన్ని సాధించి భవిష్యత్‌లో దేశానికి మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు.



# సిఐని కలిసిన పలువురు నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి సిఐగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆర్ ప్రకాష్‌గౌడ్‌ను పలువురు నాయకులు కలిసి స్వాగతం పలికారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పట్టణ అధ్యక్షులు కనుమల్ల రాజశేఖర్ తోడేటి విద్యాసాగర్, మచ్చ రమేష్ లు కలిసి ఆయనకు పూలబొకే అందజేశారు. అలాగే ఎమ్మార్పిఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు గజ్జె లక్ష్మణ్, జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి, గ్రామ అధ్యక్షులు కల్లెపల్లి అనంద్, సముద్రాల మల్లయ్య, మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాతో సన్మానం చేశారు.

# ఆస్తి పన్నులు తగ్గించేందుకు కౌన్సిల్ తీర్మాణం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణ ప్రజలకు భువన్ సర్వే ద్వారా పెరిగిన ఆస్తి పన్నులను తగ్గించాలని పలువురు పట్టణవాసులు కోరగా మున్సిపల్ కౌన్సిల్ పన్నులను తగ్గించాలని తీర్మాణం చేసి జిల్లా కలెక్టర్‌ద్వారా గెజిట్ నమోదు చేయించుటకు పురపాలక శాఖ సంచాలకులు హైద్రాబాద్‌కు ఆస్తిపన్నుల స్లాట్‌లకు సవరణలు చేయాలని ప్రతిపాదనలు పంపించామని మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ తెలిపారు. 2023–24 ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగుస్తుందని ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించి 2శాతం వడ్డీ నుంచి మినహాయింపు పొందాలని సూచించారు. బకాయిలు చెల్లించని నివాస వాణిజ్య గృహములు రైస్‌మిల్లులు స్కూల్ కళాశాల ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరించారు.

# అబాకస్ వేదిక్ మ్యాథ్స్ కాంపిటెషన్‌లో సత్తాచాటిన సరస్వతి

రామడుగు ప్రభాతవార్త:
ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ ఇంటర్ స్కూల్ కాంపిటిషన్‌లో మండలంలోని వెలచాల సరస్వతి ఇంగ్లీష్‌మీడియం హై స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. కరీంనగర్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించిన పోటీల్లో జూనియర్స్ లెవల్1లో రాచమల్ల నవనీత ఉమ్మడి జిల్లా టాపర్‌గా నిలవగా స్టార్ జూనియర్ కన్సోలేషన్ విభాగంలో సిరిపురం సాయిచరణ్, మేకల భవిష్య, సీనియర్స్ విభాగంలో రేగూరి మనస్వీ, బైరగొని సుహాని, పెద్ది సిరి బహుమతులు సాధించారు. వీరికి నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు ప్రశంసపత్రం, మెమొంటోలతో సత్కరించారు. అనంతరం స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంఒ స్కూల్ హెచ్‌ఎం ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్, విద్యార్థులను అభినందించారు.

# విద్యార్థులు సక్రమంగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త
విద్యార్థులు సక్రమంగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నేరేడుచర్ల మండల విద్యాధికారి చత్రునాయక్ అన్నారు. నేరేడుచర్ల మండలంలోని రామగిరి వద్దగల మహాత్మ జ్యోతిరావుపూలే బిసి బాలికల గురుకుల విద్యాలయంలో బుధవారం రాత్రి ఫేర్‌వెల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహి ంచిన సమావేశంలో విద్యతోనే మంచి భవిష్యత్ ఉంటుందని చదువు చెప్పిన గురువులకు, తల్లిదండ్రులకు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి పేరు తేవాలని కోరారు. గుడుగుంట్లపాలెం ఎంపిటిసి దొంగల వెంకటయ్య, మాజీ సర్పంచ్ బూరిచెల్లి వెంకటరెడ్డిలు మాట్లాడుతూ పాలకీడు మండలంలోని గుడుగుంట్లపాలెంలో బిసి గురుకుల నిర్మాణం కోసం స్థలం గుర్తించామని, దానిని ఇప్పటికే చదును చేయడం జరిగిందని ఆ స్థలంలో త్వరలోనే ప్రభుత్వం నుంచి భవన నిర్మాణం చేస్తామన్నారు.ప్రిన్సిపాల్ సిహెచ్.రేణుక, వార్డెన్ త్రివేణి, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో 4,70,438 మంది ఓటర్లు

- రెండు నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లదే ఆధిక్యం
- ఓటరు తుది జాబితాను విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు తుది జాబితా ప్రచురించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం విడుదల చేసిన తుది ఓటరు జాబితా ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 4,70,438 మంది సాధారణ ఓటర్లు ఉన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 2,45,115 మంది వేములవాడ నియోజకవర్గంలో 2,25,323 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. సాధారణ ఓటర్లతో పాటు రెండు నియోజకవర్గాలలో కలిపి మొత్తం 159 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ జాబితాను కలెక్టరేట్, రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసీల్దార్ కార్యాలయాలతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అలాగే అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటరు జాబితా కాపీని అందజేస్తామని తెలిపారు. జిల్లాలో ఇంకా ఎవరైనా జనవరి 1 2024 నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటరు జాబితాలో పేర్లు లేకుంటే వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.



# సచివాలయంలో మంత్రులను కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని, జూపల్లి కృష్ణారావును, సిఎం ఓఎస్‌డి వేముల శ్రీనివాస్‌లను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ గురువారం కలిశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గానికి ఎస్‌డిఎఫ్(స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్) నిధులు మంజూరు చేయాలని, గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులనుకొనసాగించాలని కోరారు. అలాగే టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి కోరుట్ల పట్టణంలో బుర్జు చుట్టూ నూతన ఇళ్ళ నిర్మాణానికి పురావస్తు శాఖ ఆదేశాలతో అనుమతి ఇవ్వడం లేదని...ఆ నిర్ణయాన్ని రద్దు చేసి ఇక నుండి ఇళ్ళ నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలని కోరారు. అనంతరం సిఎం ఓఎస్‌డి వేముల శ్రీనివాస్‌ని వలువురికి ఎల్‌ఓసి, సిఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయ నిధులు మంజూరు చేయాలని కోరారు.



# వ్రాత పరీక్ష లేకుండా ఎఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి

- వైద్య అధికారులకు ఎఎన్‌ఎంల వినతి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మొదటి ఎఎన్‌ఎంలకు సమానంగా 16 ఏళ్లుగా రెండవ ఎఎన్‌ఎంలు పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులర్ చేయకుండా తీరని అన్యాయం చేశారని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని రెండవ ఎఎన్‌ఎంల సంఘం రాష్ట్ర నాయకురాలు పడాల మమత అధికారులను కోరారు.ప్రజల ఆరోగ్యంతో పాటు అన్ని రకాల వ్యాధుల నిర్మూలనకు కృషి చేస్తున్న రెండవ ఎఎన్‌ఎం, యూపిహెచ్సీ, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 6 వేల మంది ఎఎన్‌ఎంల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా,హెల్త్ కమిషనర్ కర్ణన్,హెల్త్ డైరెక్టర్ రవీందర్‌నాయక్‌లకు గురువారం హైదరాబాద్‌లో మమత వినతిపత్రం ఇచ్చారు.సమస్యల పరిష్కారానికి వారు సానుకూలంగా స్పందించారని మమత తెలిపారు.ఈ సందర్బంగా మమత మాట్లాడుతూ గత ఏడాది జులై నెలలో విడుదలచేసిన నోటిఫికేషన్ రద్దు చేసి ఉద్యోగాలను పెంచి సీనియారిటీ ప్రకారం విడుతల వారిగా రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఏలాంటి రాత పరీక్షలు లేకుండా ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరినట్లు వివరించారు.మమత అధికారులకు కోరగా సమస్యలపై సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి,ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారని మమత వివరించారు.మమత వెంట జిల్లా అధ్యక్షురాలు చిలుకమ్మ, వసంత, మేరి, జయప్రద, సుప్రియ, శైలజ, రాధ, విజయలక్ష్మి నీరజలున్నారు.



# మంత్రి ఉత్తమ్‌కుమార్‌ను కలిసి జువ్వాడి

**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని రాష్ట్ర సచివాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కలిశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ప్రతిపాదన మేరకు నియోజకవర్గంలో గతంలో రెండు కోట్ల మేర, ఇప్పుడు మూడు కోట్ల మేరు సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి కోసంనిధులు మంజూరీ చేసినందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌కు, సహకరించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలకు కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట నాయకులు అల్లూరి మహేందర్‌రెడ్డి, జెట్టి లింగం, అంజిరెడ్డి తదితరులున్నారు.



# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్గియుండాలి

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ - విద్యార్థుల రోడ్ భద్రత నియమాలపై ఫ్లాష్ మాబ్





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్గియుండాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. రోడ్ భద్రత నియమాలకు సంబంధించిన ఫ్లాష్ మాబ్ కార్యక్రమంలో ప్లాకార్డ్స్ ప్రత్యేక ఆకర్షణ నిలిచింది.రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో పట్టణంలోని నేతన్న చౌక్ వద్ద చైతన్య స్కూల్‌కి చెందిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు,ట్రాఫిక్ రోడ్ ప్రమాదాల నిర్మూలనకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలియజేస్తు రుపొందించిన ప్లాకార్డ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ ప్రతి వాహనాదారుడు ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు తప్పని సరిగి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అన్నారు.బయటకు వెళ్ళిన తన కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటరన్న విషయాన్ని వాహనదారులు గుర్తించాలని పేర్కొన్నారు.ఆనుకొని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కు కొల్పతే కుటుంబ సభ్యులు రోడ్డున పడుడం జరుగుతుందని అన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అతి వెగం,ర్యాష్ డైవింగ్ ,మద్యం త్రాగి డ్రైవింగ్ చేయరాదని అన్నారు. రాంగ్ రూట్‌లో వాహనాలు నడుపరాదని ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ రోడ్ భద్రత నియమాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, సిఐ రఘుపతి, ట్రాఫిక్ రాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో వైభవంగా మహాలింగార్చన



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం మాస శివరాత్రి సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం పరివార దైవ దర్శనాలు సాయంత్రం సదస్సు గావించారు. సాయంత్రం కల్యాణ మండపంలో స్థానాచార్యులు అప్పాల బీమాశంకర్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా మహాలింగార్చన నిర్వహించారు. భక్తులు పట్టణ ప్రజలు లింగార్చనను చూసి తిలకించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె డాక్టర్ రూమ్‌లో రోగుల రిజిస్టర్, వైద్య సిబ్బంది బోర్డ్‌ను పరిశీలించారు. అంతే కాకుండా మందుల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



# మేడిగడ్డ చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు నియామకం రద్దు

- మేడిగడ్డ ప్రాజెక్ట్ పూర్తిగా పరిశీలించిన ప్రభుత్వం
- రామగుండం కార్యాలయం అధికారిపై ప్రభుత్వ వేటు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా జాతీయ స్థాయిలో సంచలనం సృష్టిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యారేజీల నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం కన్నెర జేస్తుంది. ఇందులో భాగంగానే మేడిగడ్డ బ్యారేజీ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఇంజనీర్ ఇన్ చీఫ్‌గా వ్యవహరిస్తున్న ఎన్.వెంకటేశ్వర్లు (రిటైర్డు) పునః నియామకాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రధాన భాగమైన మేడిగడ్డ బ్యారేజీపై నిపుణుల కమిటీ పరిశీలించిన తరువాత మేడిగడ్డ బ్యారేజీ బాధ్యతలు నిర్వహిస్తున్న ఇంజనీర్ ఇన్ చీఫ్‌పై తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఆ అధికారి నియామకం రద్దు చేస్తూనే అవసరం అయితే భవిష్యత్‌లో జరిగే విచారణలపై కూడా చర్యలు తీసుకోవాల్సి వస్తే తగిన చర్యలు తీసుకుంటారు. మేడిగడ్డ చీఫ్ ఇన్ ఇంజనీర్ రామగుండంలోని 1/సి ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లు (రిటైర్డు) అయిన తరువాత విధులు నిర్వహిస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవడం సంచలనం సృష్టించింది. భవిష్యత్‌లో జరుగబోయే పరిణామాలపై కూడా ఊహాగానాలు మొదలయ్యాయి.

